RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY నిజం మా విజన్ 18వ వసంతంలోకి

EDITOR:BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:74 THURSDAY,AUGUST 13,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :74 గురువారం, ఆగష్టు 13, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## కలకలం.!

### కొండగట్టు అంజన్న హుండీలో దొంగనోట్లు..



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు అంజన్న ఆలయంలో దొంగనోట్లు కలకలం సృష్టించాయి. స్వామివారి హుండీ లెక్కింపు చేపట్టిన సమయంలో దొంగనోట్ల కట్టలు 2లో

## షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి పథకాలపై తెలంగాణ హైకోర్టు స్టే..




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్రంలో షాది ముబారక్, కల్యాణలక్ష్మి పథకాలపై హైకోర్టు స్టే విధించింది. ఈ సందర్భంగా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సందర్భంగా మధ్యంతర ఉత్తర్వులు జస్టిస్ శ్రవణ్ కుమార్ జారీ చేశారు. దీనిపై తదుపరితెలంగాణ మిగతా2లో



## ఆగస్టు 13న ఆ విద్యార్థులకు సన్మానం

పతిభావంతులైన మైనారిటీ విద్యార్థులను ఆగస్టు 13వ తేదీన సన్మానిస్తామని తెలంగాణ మంత్రి అజహరుద్దీన్ పేర్కొన్నారు. 2



## ఆ బ్యారేజీల్లో ఎన్డీఎస్ఏ సూచనలు పాటించాలి

### మేడిగడ్డతో పాటు సుందిళ్లలోనూ లోపాలు..

### ఆ గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలి..

**తెలంగాణపత్రిక:** గోదావరి జలాలను గరిష్ఠంగా వినియోగించుకోవాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. ఎల్లంపల్లి, దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల నుంచి సాధ్యమైనంత మేర నీటిని ఎత్తిపోయాలని దిశానిర్దేశం చేశారు. బుధవారంణ ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో నీటిపారుదల శాఖపై సీఎం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి మార్గనిర్దేశం మిగతా2లో



## సివిల్ సప్లయిస్ శాఖలో బకాయిల వసూళ్లకు ఒక విధానాన్ని రూపొందించాలి

### మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తాం..

2

## ఆర్మీ ఉద్యోగాలకు తెలంగాణ యువతను సిద్ధం చేస్తాం..



లెఫ్టినెంట్ జనరల్‌తో సీఎం రేవంత్ 2



## సముద్రంలో భారత్‌కు మరో శక్తివంతమైన ఆయుధం

### 100 కి.మీ దూరంలోని శత్రువు అంతం .!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** సముద్రంలో భారత నౌకాదళ శక్తిని మరింత పెంచేందుకు అత్యాధునిక మధ్యశ్రేణి సంచార ఆయుధాలను సమకూర్చుకునేందుకు రక్షణ మంత్రిత్వ శాఖ సిద్ధమైంది. దాదాపు 100 కిలోమీటర్ల దూరంలోని శత్రు యుద్ధనౌకలు, రాడార్ కేంద్రాలు, తీర ప్రాంత స్థావరాలను లక్ష్యంగా చేసుకుని దాడి చేయగల ఈ మానవరహిత ఆయుధాలు ఒకేసారి పది వరకు నియంత్రించే సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి.సముద్రంలో శత్రు యుద్ధనౌక కనిపించిందా? ఇక భారీ క్షిపణిని ప్రయోగించాల్సిన అవసరం లేకపోవచ్చు. యుద్ధనౌక నుంచే ఒక చిన్న మానవరహిత విమానాన్ని మిగతా2లో

## రెండు బస్తాలైనా ఇప్పించండి సారూ



### యూరియా కోసం సిబ్బంది కాళ్లపై పడ్డ అన్నదాత.!

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** దేశానికి అన్నం పెట్టే అన్నదాతకు ఎరువుల కష్టాలు తప్పడం లేదు. పంట చేతికి వచ్చే కీలక సమయంలో యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థలు ఆందోళన కలిగిస్తున్నాయి. మిగతా2లో

## మహిళా సంఘాలను ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ లక్ష్యం



**తెలంగాణపత్రిక:** మహిళా సంఘాలకు మిల్లింగ్ బాధ్యతలు అప్పగించే సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయంపై మంత్రి సీతక్క హర్షం వ్యక్తం చేశారు. మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేలా ఈ నిర్ణయం ఉందని కొనియాడారు. మహిళా సంఘాల సాధికారతకు సీఎం నిర్ణయం మరో ముందడుగని ప్రశంసించారు. గురువారం సచివాలయంలో మీడియాతో మంత్రి సీతక్క మాట్లాడారు. మహిళా సంఘాలకు మిల్లింగ్‌లో అవకాశం కల్పించి నందుకు మహిళల తరుపున మంత్రి సీతక్క మిగతా2లో

## అమెరికాలో అగ్నిప్రమాదం



2

- అమెరికాలో జరిగిన అగ్నిప్రమాదంలో తెలంగాణ యువకుడి మృతి
- 15 రోజుల పాటు మృత్యువుతో పోరాడి కన్నుమూసిన భరత్ చందర్ రెడ్డి
- ఉన్నత చదువుల కోసం 2023లో అమెరికా వెళ్లిన యువకుడు
- మృతదేహాన్ని స్వదేశానికి తరలించాలని ప్రభుత్వానికి కుటుంబం విజ్ఞప్తి



## కాంగ్రెస్ హత్య రాజకీయాలు చేస్తోంది

### అసలు సూత్రధారులను బయటకు తేవాలి

### వెంకటేశం కుటుంబానికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటాం సిరిసిల్ల తారక రాముడు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** బాధిత కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇస్తాం.. కుమార్తె విద్య, భవిష్యత్ బాధ్యత నాదే రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా నిష్పక్షపాత దర్యాప్తు చేయాలి సిరిసిల్ల పట్టణంలోని బీవై నగర్‌కు చెందిన నేత కార్మికుడు వెంగళ వెంకటేశం కుటుంబాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ బుధవారం పరామర్శించారు. వెంకటేశం మిగతా11లో

## తెలంగాణకు 11.56 లక్షల ఇళ్లు కేటాయించండి



ఏడాది క్రితమే సర్వే పూర్తి..
మంజూరులోనే జాప్యం
ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం
తెలంగాణ పర్యటనకు రావాల్సిందిగా ఆహ్వానం

**తెలంగాణ పత్రిక:** ప్రధానమంత్రి ఆవాస్ యోజన--గ్రామీణ్ కింద తెలంగాణ రాష్ట్రానికి సమగ్ర ప్రాతిపదికన ఒకేసారి 11,56,915 ఇళ్లను కేటాయించాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి కేంద్ర 12

# సముద్రంలో భారత్‌కు మరో శక్తివంతమైన ఆయుధం

ఇక భారీ క్షిపణిని ప్రయోగించాల్సిన అవసరం లేకపోవచ్చు. యుద్ధనౌక నుంచే ఒక చిన్న మానవరహిత విమానాన్ని ప్రయోగించి.. దాదాపు 100 కిలోమీటర్ల దూరంలోని శత్రువు టార్గెట్ గుర్తించి, కొంతసేపు దాని చుట్టూ తిరిగి, సరైన సమయంలో నేరుగా ఢీకొట్టే టెక్నాలజీని భారత్ అందిపుచ్చుకోబోతోంది. అవును.. భారత నేవీ అమ్ములపొదిలోకి మరో అత్యాధునిక ఆయుధం చేరబోతోంది. సముద్ర గర్భంలో శత్రు దేశాల ఆటకట్టించేందుకు దేశీయంగా 'మీడియం రేంజ్ లోయిటరింగ్ మ్యూనిషన్' కొనుగోలుకు రక్షణ శాఖ శ్రీకారం చుట్టింది. దీనికి సంబంధించిన రిక్వెస్ట్ ఫర్ ఇన్ఫర్మేషన్ (=ఖీ×) జారీ అయింది.. సింపుల్‌గా చెప్పాలంటే.. ఇది గాల్లోకి వెళ్లిన తర్వాత వెంటనే లక్ష్యాన్ని ఢీకొట్టదు. ముందుగా ఫిక్స్ చేసిన ప్రాంతానికి చేరుకుని.. అక్కడ కొంతసేపు లక్ష్యం కోసం గాలిస్తుంది. సరైన టార్గెట్ కనిపించగానే దానిపై దాడి చేస్తుంది.100 కిలోమీటర్ల దూరం.. లక్ష్యం మాత్రం పక్కా!

ఈ ఆయుధం ప్రధానంగా సముద్రంలోని శత్రు యుద్ధనౌకలు, తీర ప్రాంత సైనిక స్థావరాలు, రాడార్ కేంద్రాలు వంటి కీలక లక్ష్యాలను ఛేదించేందుకు ఉపయోగపడనుంది. దాదాపు 100 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలపై దాడి చేయగల సామర్థ్యం దీనికి ఉంటుంది. అంటే.. శత్రు నౌక మన యుద్ధనౌకకు చాలా దూరంలో ఉన్నా.. దాన్ని చేరుకునే అవకాశం ఉంటుంది.పరిమాణంలో చిన్నదే.. సామర్థ్యంలో మాత్రం పెద్దదే!

ఈ మానవరహిత విమానం గరిష్ఠంగా 2.5 మీటర్ల పొడవు, దాదాపు 3 మీటర్ల రెక్కల వెడల్పు కలిగి ఉంటుంది. యుద్ధనౌకపై ఎక్కువ స్థలం ఆక్రమించకుండా ఉండేలా దీనిని రూపొందిస్తున్నారు. ప్రత్యేక పెట్టెలో ఉంచి, డ్రైవింగ్‌లో సహాయపడే వ్యవస్థ సాయంతో నేరుగా నౌక నుంచే గాల్లోకి పంపవచ్చు. అత్యవసర పరిస్థితుల్లో నౌకకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా దీనిని వెంటనే బయటకు తొలగించే ప్రత్యేక వ్యవస్థ కూడా ఉంటుందిపరిమాణంలో చిన్నదే.. సామర్థ్యంలో మాత్రం పెద్దదే!

ఈ మానవరహిత విమానం గరిష్ఠంగా 2.5 మీటర్ల పొడవు, దాదాపు 3 మీటర్ల రెక్కల వెడల్పు కలిగి ఉంటుంది. యుద్ధనౌకపై ఎక్కువ స్థలం ఆక్రమించకుండా ఉండేలా దీనిని రూపొందిస్తున్నారు. ప్రత్యేక పెట్టెలో ఉంచి, డ్రైవింగ్‌లో సహాయపడే వ్యవస్థ సాయంతో నేరుగా నౌక నుంచే గాల్లోకి పంపవచ్చు. అత్యవసర పరిస్థితుల్లో నౌకకు ఎలాంటి ప్రమాదం తలెత్తకుండా దీనిని వెంటనే బయటకు తొలగించే ప్రత్యేక వ్యవస్థ కూడా ఉంటుందిసముద్రంలో వాతావరణ పరిస్థితులు ఎప్పుడు ఎలా మారతాయో చెప్పలేం. భారీ గాలులు, అధిక తేమ, తీవ్ర ఉష్ణోగ్రతలు.. అన్నింటినీ తట్టుకునేలా దీనిని రూపొందిస్తున్నారు. మైనస్ 20 డిగ్రీల నుంచి 60 డిగ్రీల సెల్సియస్ వరకు ఉష్ణోగ్రతల్లో, దాదాపు 95 శాతం తేమలో, అలాగే గంటకు 90 కిలోమీటర్లకు పైగా వేగంతో వీచే గాలుల్లోనూ నౌక డెక్ నుంచి ప్రయోగించగలిగేలా దీని రూపకల్పన చేస్తున్నారు. అంటే సముద్రంలో వాతావరణం అనుకూలంగా లేకపోయినా.. అవసరమైన సమయంలో దాడి చేసే సామర్థ్యం ఉండనుంది.

**పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానానికి పెద్దపీట**

ఈ ప్రాజెక్టును రక్షణ మంత్రిత్వ శాఖ భారతీయ రూపకల్పన, అభివృద్ధి, తయారీకి ప్రాధాన్యమిచ్చే కొనుగోలు విధానం కింద చేపడుతోంది. దీని రూపకల్పన భారత్‌లోనే జరగాలి. అలాగే కనీసం 50 నుంచి 60 శాతం వరకు స్వదేశీ పరికరాలను ఉపయోగించాలి. వీటి వినియోగ కాలం కనీసం 10 సంవత్సరాలు ఉండేలా చూస్తున్నారు.

తయారీ సంస్థ కేవలం మానవరహిత విమానాలను అందిస్తే సరిపోదు. వాటితో పాటు ప్రయోగించే పరికరాలు, నియంత్రణ కేంద్రాలు, సమాచార ప్రసార పరికరాలు, శిక్షణ కోసం అనుకరణ వ్యవస్థలు.. అన్నింటినీ అందించాలి. అంతేకాదు.. వాటి నిర్వహణ, మరమ్మతుల కోసం భారత్‌లోనే సౌకర్యాలను ఏర్పాటు చేయాలి.

**భారీ క్షిపణికి చిన్న ఆయుధం ప్రత్యామ్నాయమా?**

ఇదే ఈ సాంకేతికతలో అసలు స్పెషాలిటీ. ప్రతి లక్ష్యం కోసం భారీ, ఖరీదైన క్షిపణిని ప్రయోగించాల్సిన అవసరం లేకుండా.. తక్కువ ఖర్చుతో పనిచేసే ఈ తరహా ఆయుధాలతో శత్రు యుద్ధనౌకలు, రాడార్ కేంద్రాలు, తీర ప్రాంత స్థావరాలపై దాడి చేసే అవకాశం ఉంటుంది. ముఖ్యంగా హిందూ మహాసముద్ర ప్రాంతంలో ఇతర దేశాల నౌకాదళాల కార్యకలాపాలు పెరుగుతున్న నేపథ్యంలో.. భారత నౌకాదళం తన దాడి సామర్థ్యాలను మరింత పెంచుకునే దిశగా అడుగులు వేస్తోంది.సైజ్ చిన్నది.. ఇంపాక్ట్ పెద్దది దాదాపు 100 కిలోమీటర్ల దూరంలోని శత్రు లక్ష్యాన్ని వెతికి పట్టుకుని దాడి చేయగల ఈ మానవరహిత ఆయుధాలు భారత నౌకాదళంలో చేరితే.. సముద్ర యుద్ధంలో భారత శక్తిని మరింత పెంచే అవకాశం ఉంది.

# ఆ బ్యారేజీల్లో ఎన్డీఎస్‌ఏ సూచనలు పాటించాలి

ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై ముఖ్యమంత్రి మార్గనిర్దేశం చేశారు. మేడిగడ్డతో పాటు సుందిళ్లలోనూ లోపాలు.. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల్లో ఎన్డీఎస్‌ఏ సూచనలు పాటించాలని సీఎం ఆదేశించారు. మేడిగడ్డతో పాటు సుందిళ్లలోనూ లోపాలు ఉన్నట్లు గుర్తించామని వెల్లడించారు. దేవాదుల నుంచి 9 పంపులతో ఎత్తిపోతల చేపట్టామని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. దేవాదుల, సీతారామ ప్రాజెక్టుల్లో చిన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. ప్రాజెక్టుల కింద పెండింగ్‌లో ఉన్న పరిహారం, పునరావాస చెల్లింపులు వేగవంతం చేయాలని సూచించారు. ఆ గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలి.. ముంపు గ్రామాలపై అధికారులు క్షేత్రస్థాయి వాస్తవ నివేదిక ఇవ్వాలని నిర్దేశించారు. తక్షణ ప్రభావం పడే గ్రామాలకు వెంటనే పరిహారం చెల్లించాలని ఆదేశించారు. ఈ పరిహారం పూర్తయితే బస్వాపూర్, గౌరవెల్లి ప్రాజెక్టుల్లో నీరు నింపే అవకాశం ఉందని వివరించారు. గట్టు, గూడెందొడ్డి ఎత్తిపోతల సామర్థ్యం పెంపుపై సమగ్ర అధ్యయనం చేస్తున్నామని తెలిపారు. గూడెందొడ్డి పంప్డ్ స్టోరేజీ ప్రాజెక్టుకు కన్సల్టెంట్‌ను నియమిస్తున్నట్లు సీఎం రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు.

# రెండు బస్తాలైనా ఇప్పించండి సారూ

దేశానికి అన్నం పెట్టే అన్నదాతకు ఎరువుల కష్టాలు తప్పడం లేదు. పంట చేతికి వచ్చే కీలక సమయంలో యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థలు ఆందోళన కలిగిస్తున్నాయి. మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట పీఏసీఎస్ కేంద్రం వద్ద చోటుచేసుకున్న ఓ ఘటన రైతుల దుస్థితికి అద్దం పడుతోంది. యూరియా బస్తాలు దొరకక తీవ్ర ఆవేదనకు గురైన ఓ రైతు.. కనీసం రెండు బస్తాలైనా ఇప్పించాలంటూ సొసైటీ సిబ్బంది కాళ్లపై పడి వేడుకున్నాడుదేశానికి అన్నం పెట్టే అన్నదాతకు ఎరువుల కష్టాలు తప్పడం లేదు. పంట చేతికి వచ్చే కీలక సమయంలో యూరియా కోసం రైతులు పడుతున్న అవస్థలు ఆందోళన కలిగిస్తున్నాయి. మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట పీఏసీఎస్ కేంద్రం వద్ద చోటుచేసుకున్న ఓ ఘటన రైతుల దుస్థితికి అద్దం పడుతోంది. యూరియా బస్తాలు దొరకక తీవ్ర ఆవేదనకు గురైన ఓ రైతు.. కనీసం రెండు బస్తాలైనా ఇప్పించాలంటూ సొసైటీ సిబ్బంది కాళ్లపై పడి వేడుకున్నాడువానాకాలం పంటల సాగు చివరి దశకు చేరుకున్నప్పటికీ రైతులకు ఎరువుల కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. పంటకు కీలక సమయంలో యూరియా అందకపోతే దిగుబడిపై ప్రభావం పడుతుందని రైతులు ఆందోళన చెందుతున్నారు. రంగంపేట పీఏసీఎస్ కేంద్రం వద్ద యూరియా కోసం రోజుల తరబడి రైతులు తిరుగుతున్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త యాప్ ద్వారా ఎరువులు బుక్ చేసుకోవాల్సి రావడం చిన్నకారు, నిరక్షరాస్య రైతులకు ఇబ్బందిగా మారిందని పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. యాప్‌లో బుకింగ్ ఎలా చేసుకోవాలో తెలియక నేరుగా సొసైటీ కేంద్రాలకు వస్తున్న రైతులకు.. అక్కడ స్టాక్ లేదనే సమాధానం ఎదురవుతోంది.ఈ క్రమంలోనే తన పొలానికి అవసరమైన యూరియా కోసం వచ్చిన ఓ రైతు.. తనకు ఎక్కువ బస్తాలు అవసరం లేదని, కేవలం రెండు బస్తాలైనా ఇప్పించాలని సిబ్బందిని వేడుకున్నాడు. ఎంత ప్రాధేయపడినా ఫలితం లేకపోవడంతో తీవ్ర భావోద్వేగానికి గురై సిబ్బంది కాళ్లపై పడి సాష్టాంగ నమస్కారం చేశాడు. అయినప్పటికీ యూరియా లభించకపోవడంతో నిరాశగా వెనుదిరిగాడు.రైతు కన్నీరు పెట్టుకున్న ఈ దృశ్యం అక్కడున్న వారిని కలచివేసింది. సాంకేతికతను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు.. క్షేత్రస్థాయిలో రైతులకు సులభంగా ఎరువులు అందేలా చర్యలు తీసుకోవాలని అన్నదాతలు కోరుతున్నారు. యూరియా కొరతను వెంటనే పరిష్కరించి పంట కీలక దశలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేస్తున్నారు.

# సివిల్ సప్లయిస్ శాఖలో బకాయిల వసూళ్లకు ఒక విధానాన్ని రూపొందించాలి

కేబినెట్ సబ్‌కమిటీలో దీనిపైన చర్చించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. బకాయిల వసూళ్లే ప్రధాన లక్ష్యంగా చర్యలు ఉండాలని మార్గనిర్దేశం చేశారు. మిల్లర్ల బ్లాక్ మెయిల్‌ను సహించనని హెచ్చరించారు. బుధవారం ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో సివిల్ సప్లయిస్ శాఖపై ముఖ్యమంత్రి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమీక్షకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, సివిల్ సప్లయిస్ కార్పొరేషన్ చైర్మన్ స్టీఫెన్ రవీంద్ర, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై అధికారులకు సీఎం దిశానిర్దేశం చేశారు. ఉద్దేశ పూర్వకంగా డిఫాల్ట్ అయి బకాయిలు చెల్లించని రైస్ మిల్లులను స్వాధీనం చేసుకొని మహిళా సంఘాలకు అప్పగించే అవకాశాన్ని పరిశీలించాలని ముఖ్యమంత్రి సూచించారు.

**మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తాం..**

మార్కెట్‌లో ఉన్న గోదాములను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్దేశించారు. అవసరమైతే మిల్లింగ్ బాధ్యతలను మహిళా సంఘాలకు అప్పగిస్తామని స్పష్టం చేశారు. ఐదు నియోజకవర్గాల్లో మహిళా సంఘాలకు 50 నుంచి 100 ఎకరాల్లో గోదాంల నిర్మాణం కోసం పైలట్ ప్రాజెక్ట్ చేపట్టాలని ఆదేశించారు. ధాన్యం ఎక్కువ దిగుబడి అయ్యే ప్రాంతాలను పైలట్ ప్రాజెక్టు కింద ఎంపిక చేయాలని సూచించారు. గోదాంల నిర్మాణంలో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో నిధులను వినియోగించుకోవాలని మార్గనిర్దేశం చేశారు. ప్రతి జిల్లాకు ఓ నోడల్ అధికారిని నియమించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు.

## అమెరికాలో అగ్నిప్రమాదం..

ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన తెలంగాణ యువకుడు అగ్నిప్రమాదంలో తీవ్రంగా గాయపడి, 15 రోజుల పాటు మృత్యువుతో పోరాడి కన్నుమూశాడు. ఈ విషాద ఘటన అమెరికాలోని ఫ్లోరిడాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. హనుమకొండ జిల్లా, హసన్‌పర్తి మండలం, గుంటూరుపల్లి గ్రామానికి చెందిన భరత్ చందర్ రెడ్డి (29) ఉన్నత విద్య కోసం 2023లో అమెరికా వెళ్లాడు. ఈ క్రమంలో గత నెల 25న ఫ్లోరిడాలో జరిగిన అగ్నిప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అక్కడ గత 15 రోజులుగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు. యువకుడి మరణవార్త తెలియగానే గుంటూరుపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. తమ కుమారుడు ఇక లేడనే వార్త విని భరత్ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. భరత్ మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఉన్నత భవిష్యత్తు కోసం ఎన్నో ఆశలతో విదేశాలకు వెళ్లిన తమ బిడ్డ విగతజీవిగా మారడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

## ఆగస్టు 13న ఆ విద్యార్థులకు సన్మానం

సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా విద్యార్థుల సన్మాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థుల సన్మాన కార్యక్రమం ఏర్పాట్లపై మంత్రి అజహరుద్దీన్ బుధవారం సచివాలయంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రూప్-1, గ్రూప్-2లో ప్రతిభ చూపిన మైనారిటీ విద్యార్థులను సన్మానిస్తామని చెప్పుకొచ్చారు. జూగాజజులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానిస్తామని మంత్రి వెల్లడించారు. గాజ, ఇంటర్‌లో అత్యుత్తమ ప్రతిభ చూపిన విద్యార్థులను సత్కరిస్తామని వివరించారు. ఈ కార్యక్రమానికి విద్యార్థులు, కుటుంబ సభ్యులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నామని పేర్కొన్నారు. భద్రత, ట్రాఫిక్, పారిశుద్ధ్యం, వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి సారించామని వెల్లడించారు. అగ్నిమాపక భద్రత, పౌర సదుపాయాలు, లాజిస్టిక్స్ ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించామని తెలిపారు. వివిధ శాఖల మధ్య సమన్వయంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి ఆదేశించారు. మైనారిటీ విద్యార్థుల విద్యా ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. విద్యార్థుల విజయాలు మరింత మంది యువతకు స్ఫూర్తిగా నిలవాలని మంత్రి అజహరుద్దీన్ పేర్కొన్నారు.

## కొండగట్టు అంజన్న హుండీలో దొంగనోట్లు..

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొండగట్టు అంజన్న ఆలయంలో దొంగనోట్లు కలకలం సృష్టించాయి. స్వామివారి హుండీ లెక్కింపు చేపట్టిన సమయంలో దొంగనోట్ల కట్టలు బయటపడటంతో ఆలయ అధికారులు, భక్తులు తీవ్ర దిగ్భ్రాంతికి గురయ్యారు. కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో నిర్వహించిన సాధారణ హుండీ కానుకల లెక్కింపు కార్యక్రమంలో భాగంగా సిబ్బంది నోట్లను వేరు చేస్తుండగా, రూ. 500 విలువైన నకిలీ నోట్ల కట్టలు లభ్యమయ్యాయి. సాధారణ నోట్ల మాదిరిగానే కనిపించేలా ముద్రించిన ఈ నకిలీ నోట్లను అజ్ఞాత వ్యక్తులు హుండీలో వేసినట్లు తెలుస్తోంది. ఆరా తీస్తున్న ఆలయ అధికారులు: హుండీలో దొంగనోట్లు రావడంపై ఆలయ అధికారులు తీవ్రంగా స్పందించారు. ఈ ఘటనపై వెంటనే స్పందించిన ఆలయ ఈవో మరియు సిబ్బంది సమగ్ర విచారణ చేపట్టారు. ఈ దొంగనోట్లను హుండీలో ఎవరు, ఎప్పుడు వేశారనే దానిపై ఆలయంలోని సిసిటివి (జజుఎ) ఫుటేజీలను అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. ఆలయ హుండీకి భక్తుల రూపంలో వచ్చి నకిలీ నోట్లను వదిలివెళ్లిన ముఠాపై పోలీసులు కూడా దృష్టి సారించే అవకాశముంది. పుణ్యక్షేత్రాల్లో ఇలాంటి అక్రమాలకు పాల్పడటంపై స్థానిక భక్తులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## షాదీ ముబారక్, కల్యాణలక్ష్మి పథకాలపై తెలంగాణ హైకోర్టు స్టే..

తెలంగాణ రాష్ట్రంలో షాది ముబారక్, కల్యాణలక్ష్మి పథకాలపై హైకోర్టు స్టే విధించింది. ఈ సందర్భంగా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సందర్భంగా మధ్యంతర ఉత్తర్వులు జస్టిస్ శ్రవణ్ కుమార్ జారీ చేశారు. దీనిపై తదుపరితెలంగాణ రాష్ట్రంలో షాది ముబారక్, కల్యాణలక్ష్మి పథకాలపై హైకోర్టు స్టే విధించింది. ఈ సందర్భంగా హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. విచారణ సందర్భంగా మధ్యంతర ఉత్తర్వులు జస్టిస్ శ్రవణ్ కుమార్ జారీ చేశారు. దీనిపై తదుపరి విచారణ వరకు ఎలాంటి చెల్లింపులు ఈ పథకాల కింద చేయవద్దంటూ హైకోర్టు ఆదేశాలు జారీ చేసిందిమళ్లీ విచారణను సెప్టెంబర్ 9కి వాయిదా వేసింది హైకోర్టు. ఉచిత పథకాల అమలుపై న్యాయవాది విజయ గోపాల్ వేసిన పిటిషన్ హై కోర్టు లో పిటిషన్ వేయడంతో ఈ విచారణ నిర్వహించింది హైకోర్టు. అయితే న్యాయవాది విజయ్ గోపాల్ ఉన్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై గతంలో హైకోర్టు విచారణ చేపట్టింది. చట్టసభల్లో తీర్మానం చేయకుండా అందుబాటులోకి తెచ్చిన పథకాలు చెల్లవని విజయ్ గోపాల్ కోర్టులో వాదించారు. గత విచారణ సందర్భంగా కౌంటర్ దాఖలు చేయాలని ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశాలు జారీ చేయగా, నాలుగు వారాలైనా ప్రభుత్వం కౌంటర్ దాఖలు చేయలేదని విజయ్ గోపాల్ కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. ఈ నేపథ్యంలో స్టే విధించిన ఉన్నత న్యాయస్థానం.. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది.

## ఆర్మీ ఉద్యోగాలకు తెలంగాణ యువతను సిద్ధం చేస్తాం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని భారత ఆర్మీ సదరన్ కమాండ్ జనరల్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్ లెఫ్టినెంట్ జనరల్ సి.రాజేష్ పుష్కర్ మర్యాదపూర్వకంగా కలిశారు. భారత ఆర్మీ చేపట్టే వివిధ నియామకాల్లో తెలంగాణ యువతను ప్రోత్సహించే విధంగా కలిసి పనిచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఈ సందర్భంగా సీఎం తెలియజేశారు. ఆర్మీ నియామకాల్లో స్థానిక యువతకు భారీ అవకాశాలు కల్పించే లక్ష్యంతో ఆసక్తి చూపుతున్న, అనువైన జిల్లా కేంద్రాల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. దీనిపై లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ సానుకూలంగా స్పందించారు. దేశ వ్యాప్తంగా నిర్వహించే వివిధ ఆర్మీ రిక్రూట్మెంట్‌లకు ముందు ఆయా తెలంగాణ జిల్లా కేంద్రాల్లో యువతకు శిక్షణ కేంద్రాల ఏర్పాటుకు సుముఖత వ్యక్తం చేశారు. అలాగే, విపత్తు నిర్వహణలో ఆర్మీ పాత్రపైనా సీఎం చర్చించారు. రాష్ట్రంలో వరద ప్రభావిత ప్రాంతాల్లో రెస్క్యూ ఆపరేషన్లు, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించడం, పునరావాస చర్యల్లో ఆర్మీ యంత్రాంగం మరింత క్రియాశీలకంగా వ్యవహరించాలని కోరారు. తెలంగాణలో విపత్తు పరిస్థితుల్లో ప్రత్యేకంగా చొరవ తీసుకోవాలని స్థానిక ఆర్మీ అధికారులను ఆదేశిస్తామని లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న మూసీ నది ప్రక్షాళన ప్రాజెక్టును లెఫ్టినెంట్ జనరల్ రాజేష్ పుష్కర్ కొనియాడారు. హైదరాబాద్ నగరాన్ని రక్షించడానికి, కాలుష్యాన్ని తగ్గించడానికి, చారిత్రక వైభవాన్ని తిరిగి తెచ్చేందుకు మూసీ నది పునరుజ్జీవనం అవసరమని పేర్కొన్నారు. ఈ భేటీలో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, మేజర్ జనరల్ శ్రీనివాస్ రావు, ఇతర ఆర్మీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## మహిళా సంఘాలను ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే మా ప్రభుత్వ లక్ష్యం

మహిళా సంఘాలకు మిల్లింగ్‌లో అవకాశం కల్పించినందుకు మహిళల తరుపున మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు. మహిళా సంఘాల ఆధ్వర్యంలో ధాన్యం నిల్వ కేంద్రాల ఏర్పాటుతో మహిళలకు ఉపాధి, ఆదాయ అవకాశాలు పెరుగుతాయని వెల్లడించారు. మిల్లింగ్, ధాన్యం నిల్వ రంగాల్లో మహిళా సంఘాలకు కొత్త అవకాశాలు లభిస్తాయని చెప్పుకొచ్చారు. మహిళా సంఘాలను ఆర్థిక శక్తిగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు. సీఎం నిర్ణయంతో గ్రామీణ మహిళలకు ఉపాధి, ఆదాయ అవకాశాలు మరింత పెరుగుతాయిఅమెరికాలో అగ్నిప్రమాదం.. చికిత్స పొందుతూ తెలంగాణ యువకుడి మృతి అమెరికాలో జరిగిన అగ్నిప్రమాదంలో తెలంగాణ యువకుడి మృతి 15 రోజుల పాటు మృత్యువుతో పోరాడి కన్నుమూసిన భరత్ చందర్ రెడ్డి ఉన్నత చదువుల కోసం 2023లో అమెరికా వెళ్లిన యువకుడు మృతదేహాన్ని స్వదేశానికి తరలించాలని ప్రభుత్వానికి కుటుంబం విజ్ఞప్తిఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లిన తెలంగాణ యువకుడు అగ్నిప్రమాదంలో తీవ్రంగా గాయపడి, 15 రోజుల పాటు మృత్యువుతో పోరాడి కన్నుమూశాడు. ఈ విషాద ఘటన అమెరికాలోని ఫ్లోరిడాలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే.. హనుమకొండ జిల్లా, హసన్‌పర్తి మండలం, గుంటూరుపల్లి గ్రామానికి చెందిన భరత్ చందర్ రెడ్డి (29) ఉన్నత విద్య కోసం 2023లో అమెరికా వెళ్లాడు. ఈ క్రమంలో గత నెల 25న ఫ్లోరిడాలో జరిగిన అగ్నిప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే అతడిని స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. అక్కడ గత 15 రోజులుగా చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచాడు. యువకుడి మరణవార్త తెలియగానే గుంటూరుపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. తమ కుమారుడు ఇక లేడనే వార్త విని భరత్ తల్లిదండ్రులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. భరత్ మృతదేహాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి తీసుకువచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని కుటుంబ సభ్యులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఉన్నత భవిష్యత్తు కోసం ఎన్నో ఆశలతో విదేశాలకు వెళ్లిన తమ బిడ్డ విగతజీవిగా మారడంతో ఆ కుటుంబం శోకసంద్రంలో మునిగిపోయింది.

ని మంత్రి సీతక్క పేర్కొన్నారు.

# సారంగాపూర్ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**-ప్రభుత్వ ఎస్సీ వసతి గృహంలో నిర్మాణంలో ఉన్న కిచెన్ షెడ్ పనులను పరిశీలించిన కలెక్టర్**





**సారంగాపూర్, ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక):**
జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఎస్సీ వసతి గృహం నిర్మాణంలో ఉన్న కిచెన్ షెడ్ పనులను ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో నిర్మాణంలో ఉన్న కిచెన్ షెడ్ పనులను పరిశీలించి పనులను నాణ్యత ప్రమాణాలకు అనుగుణంగా వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసి ఓపి సేవలు ఐపీ సేవలు రికార్డ్స్ ల్యాబ్ రికార్డ్స్ ఐపీ రికార్డ్స్ మెడికల్ ఫార్మసిని పరిశీలించారు. ఆసుపత్రిలో వైద్య సేవల గురించి నేరుగా పేషంట్లని వివరాలు అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లు సమయ పాలన పాటించాలని వర్షకాలంలో వ్యాధుల పట్ల డెంగ్యూ వైరల్ ఫీవర్లకు మందులు అందుబాటులో ఉండేల చూసుకోవాలని అధికారులకు సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉండేల చూడాలని సామాజిక ఆరోగ్య కేంద్రం ఆవరణలోని వున్న మంచినీటి సౌకర్యాలను పరిశీలించారు. కలెక్టర్ వెంట జగిత్యాల ఆర్డీవో మధుసూదన్ జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి కె. రాజ్ కుమార్, జిల్లా వైద్యాధికారి సుజాత ఎమ్మార్వో ఎంపిడివో ఆస్పత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.

# దేశభక్తి స్ఫూర్తిని చాటిన తిరంగా ర్యాలీ

**-విద్యార్థుల ఉత్సాహంతో ఆత్మకూర్‌లో ఘనంగా నిర్వహణ హౌస్**
**-ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని పిలుపు**





**ఆత్మకూర్, ఆగస్టు 12: (తెలంగాణ పత్రిక):**
భారతీయ జనతా పార్టీ ఆత్మకూర్ మండల శాఖ ఆధ్వర్యంలో, మండల అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి నేతృత్వంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు ఆత్మకూర్ మండల కేంద్రంలో బుధవారం ఘనంగా తిరంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీజేపీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇన్‌చార్జి, రెడ్‌క్రాస్ చైర్మన్ డా. పెసరు విజయచందర్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన అనంతరం డా. విజయచందర్ రెడ్డి మాట్లాడుతూ, “హర్ ఘర్ తిరంగా” కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములై తమ ఇళ్లపై జాతీయ జెండాను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. జాతీయ జెండా పట్ల గౌరవం, దేశభక్తి, జాతీయ సమైక్యతా భావాలను ప్రజల్లో మరింత పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. తిరంగా ర్యాలీలో విద్యార్థులు త్రివర్ణ పతాకాలను చేతబూని ఉత్సాహంగా పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారతదేశం పట్ల తమకున్న గౌరవాన్ని, జాతీయ పతాకంపై ఉన్న అభిమానాన్ని విద్యార్థులు చాటుకున్నారు.

**విద్యార్థులే దేశ భవిష్యత్తు**
విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, వారి శక్తి, ప్రతిభ, క్రమశిక్షణ, దేశభక్తితోనే భారతదేశం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగుతుందని డా. విజయచందర్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే దేశభక్తి, జాతీయ భావాలు పెంపొందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్యాల శ్రీనివాస్ గౌడ్, తీగల భరత్ గౌడ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గట్టు వేణు గౌడ్, రాజేశ్వరరావు, ఎదులపురం శ్రావణ్ కుమార్, ఇర్సడ్ల సదానందం, బయ్యా పైడి ఆచార్య, రవ్వ శివప్రసాద్, జిల్లా నాయకులు సముద్రాల రవి, మామునూరి శ్రీనివాస్, టింగిలికారి సత్యనారాయణ, ఊగ సాయి కృష్ణ, అధ్యక్షులు పోరెడ్డి ప్రదీప్, వేములపల్లి శ్రీలతతో పాటు పలువురు మండల, బూత్ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రజల భాగస్వామ్యంతో గ్రామాభివృద్ధికి ప్రణాళిక



**-వర్షాకాల సమస్యల పరిష్కారానికి ముందస్తు చర్యలు**
**-పారిశుద్ధ్యం, డ్రైనేజీ, రహదారులపై ప్రత్యేక దృష్టి**
**-జీపీడీపీ అభివృద్ధి పనులపై గ్రామసభలో సమగ్ర సమీక్ష**

**నంగునూరు, ఆగస్టు 12(తెలంగాణ పత్రిక):**
సిద్దిపేట జిల్లా నంగునూరు గ్రామ పంచాయతీలో బుధవారం గ్రామ అభివృద్ధి ప్రణాళిక (జీపీడీపీ) గ్రామసభ నిర్వహించారు. గ్రామ పంచాయతీలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, వర్షాకాలంలో గ్రామ ప్రజలు ఎదుర్కొనే సమస్యల పరిష్కారంపై గ్రామసభలో సమగ్రంగా చర్చించారు. గ్రామపంచాయతీ సర్పంచ్ సనాదుల బాల పోచయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ గ్రామసభకు వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

**వర్షాకాల సమస్యలపై ప్రత్యేక సమీక్ష**
వర్షాకాలంలో గ్రామంలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని గ్రామసభలో నిర్ణయించారు. ప్రధానంగా డ్రైనేజీ కాలువల శుభ్రత, మురుగు కాలువల నిర్వహణ, రహదారుల పరిస్థితి, పారిశుద్ధ్య సమస్యలు తదితర అంశాలపై చర్చించారు. వర్షాలు కురిసిన సమయంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా కాలువల్లో పూడిక తొలగించడం, నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చూడటం, పారిశుద్ధ్య చర్యలను నిరంతరం కొనసాగించడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు. గ్రామంలో సమస్యాత్మక ప్రాంతాలను ముందుగానే గుర్తించి, అక్కడ అవసరమైన పనులను చేపట్టాలని నిర్ణయించారు. వర్షాకాలంలో ఇబ్బందులను నివారించాలని గ్రామసభ అభిప్రాయ పడింది. పారిశుద్ధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని నిర్ణయించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేలా ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు.

**జీపీడీపీతో ప్రాధాన్యతా క్రమంలో అభివృద్ధి**
గ్రామానికి అవసరమైన మౌలిక వసతులను గుర్తించి, వాటిని ప్రాధాన్యత క్రమంలో జీపీడీపీ ద్వారా అభివృద్ధి చేసేందుకు సమగ్ర ప్రణాళిక రూపొందించాలని గ్రామసభలో నిర్ణయించారు. ప్రజల నుంచి వచ్చిన సూచనలు, స్థానికంగా ఉన్న సమస్యలను పరిగణనలోకి తీసుకుని అభివృద్ధి పనులను ఎంపిక చేయాలని చర్చించారు. గ్రామంలోని రహదారులు, డ్రైనేజీ వ్యవస్థ, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక వసతుల అభివృద్ధికి అవసరమైన చర్యలను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని నిర్ణయించారు. అందుబాటులో ఉన్న వనరులను సమర్థవంతంగా వినియోగించుకుని గ్రామ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి పనులు చేపట్టాల్సిన అవసరాన్ని గ్రామసభలో పలువురు ప్రస్తావించారు.



**ప్రజల భాగస్వామ్యం కీలకం**
గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని సర్పంచ్ సనాదుల బాల పోచయ్య తెలిపారు. గ్రామసభలో ప్రజలు వెల్లడించిన సమస్యలు, సూచనలను పరిగణనలోకి తీసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. వర్షాకాలంలో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని, గ్రామంలోని ప్రజలకు పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని సంబంధిత సిబ్బందికి సూచించారు. గ్రామంలో ఎక్కడైనా సమస్యలు తలెత్తితే వెంటనే గుర్తించి పరిష్కరించేలా సమన్వయంతో పనిచేయాలని కోరారు. ఈ గ్రామసభలో వ్యవసాయ విస్తరణ అధికారి సాయి వర్మ, పంచాయతీ కార్యదర్శి నితీశ్, ఏఎన్ఎంలు, జీఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఉప సర్పంచ్ కోల శ్రీధర్ గౌడ్, పంచాయతీ వార్డు సభ్యులు చిత్రం సంపతి, రాగుల కృష్ణ, రచ్చ సిద్ధు, గోనెపల్లి శివప్రసాద్, అరగొండ నీరజ, ఆరె స్వప్న, పల్లపు రాజు, చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు. వివిధ పార్టీల నాయకులు, గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో హాజరై గ్రామంలో నెలకొన్న సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, వర్షాకాలంలో ప్రజలకు ఎదురయ్యే ఇబ్బందులపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. ప్రజల సూచనల ఆధారంగా గ్రామాభివృద్ధి ప్రణాళికను రూపొందించి, అవసరమైన పనులను దశలవారీగా చేపట్టాలని గ్రామసభలో నిర్ణయించారు. ప్రజల సమస్యలను గుర్తించి, వాటికి ప్రాధాన్యతనిస్తూ జీపీడీపీ ద్వారా నంగునూరు గ్రామాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు గ్రామపంచాయతీ కృషి చేయాలని గ్రామసభలో ఏకాభిప్రాయం వ్యక్తమైంది.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలి

**-సేవాసమితి అధ్యక్షురాలు వి.రమాకృష్ణయ్య**



**తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(ఆగస్టు12):**
దేశభక్తి భావాన్ని చాటిచెప్పే 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఇల్లందు ఏరియాలో ఘనంగా నిర్వహించేందుకు సింగరేణి యాజమాన్యం అన్ని ఏర్పాట్లు చేస్తోందని సింగరేణి సేవాసమితి అధ్యక్షురాలు వి.రమకృష్ణయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..ఇల్లందు ఏరియా జనరల్ మేనేజర్ కార్యాలయంతో పాటు సింగరేణి సెంట్రల్ ఫంక్షన్‌ను జీకేసీఈఆర్ క్లబ్‌లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ వేడుకలను విజయవంతం చేయడంలో సింగరేణి హైస్కూల్ విద్యార్థులు, సేవాసమితి సభ్యులు, ట్రైనర్లు పాల్గొని దేశభక్తిని ప్రతిబింబించే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పర్సనల్ ఆఫీసర్ జి.సుధాకర్, సింగరేణి పాఠశాల ఉపాధ్యాయురాలు ధనలక్ష్మి, సేవాసమితి కార్యదర్శి సులక్షణ, సేవాసమితి సభ్యులు, ట్రైనర్లు తదితరులు పాల్గొన్నారు.

## రైతు పొలంలో పురుగు మందు స్ప్రే. 14 మంది కూలీలకు అస్వస్థత



**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 12**
భద్రాద్రి కొత్తగూడెం సుజాతనగర్ మండలంలో 14 మంది కూలీలు అస్వస్థకు గురయ్యారు. రెండు రోజుల క్రితం సుజాతనగర్ మండలం కొత్త అంజినాపురంలో నర్రా అజయ్ పంట పొలంలో 20 మంది కూలీలు పనులు చేస్తున్నారు. పనులు చేసే కూలీలు రైతు పొలంలో పురుగు మందు స్ప్రే చేయడం వలన ఆవాసనకు14 మంది కూలీలకు అస్వస్థత గురయ్యారు. రెండు రోజుల క్రితం సుజాతనగర్ మండలం కొత్త అంజినాపురంలో నర్రా అజయ్ పంట పొలంలో 20 మంది కూలీలు పనులు చేస్తున్నారు. పనులు చేసే క్రమంలో పొలం యజమాని మొక్కలకు పురుగుమందు స్ప్రే చేశాడు. స్ప్రే చేసిన సమయంలో కలుపు తీస్తుండగా వారికి పురుగుమందు స్ప్రే కండ్లు, ముక్కుల్లో పడడతో ఆ వాసనకు వారు అస్వస్థకు గురయ్యారు. ఇంటికి వెళ్లిన తర్వాత వారికి వాంతులు, విరోచనాలు కావడంతో గమనించిన కుటుంబ సభ్యులు వారిని కొత్తగూడెం ప్రభుత్వ ఆస్పత్రికి బుధవారం తీసుకువచ్చారు. ప్రస్తుతం వారంతా ప్రభుత్వ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇద్దరు పరిస్థితి విషమంగా ఉండడంతో ఆస్పత్రి వైద్యులు ఐసీయూలో ఉంచి చికిత్స అందిస్తున్నారు. మిగతా 12 మంది పరిస్థితి మెరుగ్గా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

## రైతులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**-జూనియర్ సివిల్ జడ్జి ఆర్.కే వెంకటరమణ సుహాన్**

**ముధోల్: 12ఆగస్టు(తెలంగాణ పత్రిక)**



గ్రామీణ రైతులు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని భైంసా న్యాయస్థానం జూనియర్ సివిల్ జడ్జి ఆర్.కే వెంకటరమణ సుహాన్ అన్నారు. బుధవారం మండలంలోని తరోడ రైతు వేదికలో నాల్సా వ్యవసాయం, రైతు సంక్షేమ పథకాలపై ఏర్పాటు చేసిన ఉచిత న్యాయ సహాయం-పౌర హక్కులు అనే కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రతి పౌరుడు ప్రాథమిక హక్కులు, బాధ్యతలపై తెలుసుకొని ఉండాలన్నారు. ప్రభుత్వం లీగల్ సర్వీస్ అథరైటిస్ ద్వారా ఉచిత న్యాయ సేవలను అందిస్తుందని తెలిపారు. దీంతో రైతులతో ముఖాముఖి నిర్వహించి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో భూవివాదాలు, సివిల్ చిక్కులు, రుణాలు, కుటుంబ సమస్యలు పై న్యాయస్థానంలో ఎలా ఆశ్రయించాలో సమగ్రంగా వివరించారు. ఉచిత న్యాయవాది సేవలు, సలహాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అవగాహన సదస్సులో ఎస్సై బిట్ల పెర్సిస్, సర్పంచ్ ఆరిపోద్దిన్,ఉప సర్పంచ్ హన్మాంత్ రావు, పంచాయతీ కార్యదర్శి జాడే అమిత, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



## ఉద్యోగులకు సైబర్ మోసాలపై అవగాహన




తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 12:

సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని జీడిమెట్ల పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఓ రవి కుమార్ సూచించారు. 'సురక్ష కా తిరంగా' అవగాహన కార్యక్రమంలో భాగంగా బుధవారం జీడిమెట్ల పోలీసుల ఆధ్వర్యంలో టీఎస్ఐసీ కాలనీలోని ఈక్యూఐసీ కంపెనీలో సైబర్ కమ్యూనిటీ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. సైబర్ మోసాలు, ఆన్‌లైన్ ఆర్థిక నేరాలు, సోషల్ మీడియా ద్వారా జరిగే నేరాలపై కంపెనీ ఉద్యోగులకు పోలీసులు అవగాహన కల్పించారు. ఆన్‌లైన్ లావాదేవీల సమయంలో అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత వ్యక్తులకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఓటీపీ, పిన్, పాస్‌వర్డ్, బ్యాంకు ఖాతా వివరాలు, వ్యక్తిగత సమాచారాన్ని వెల్లడించరాదని సూచించారు. ఆకర్షణీయమైన ఆఫర్లు, అనుమానాస్పద లింకులు, నకిలీ వ్యక్తిత్వాలతో చేసే మోసాలు, సోషల్ మీడియా ఉచ్చులకు ఉద్యోగులు బలికాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని పోలీసులు సూచించారు. సోషల్ మీడియా వేదికలను బాధ్యతాయుతంగా వినియోగించాలని తెలిపారు. సైబర్ ఆర్థిక మోసం జరిగిన వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్‌కు సమాచారం అందించాలని, తద్వారా బాధితుల నగదును వీలైనంత త్వరగా నిలిపివేసేందుకు చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. అలాగే సైబర్ నేరాల ఫిర్యాదుల పరిష్కారానికి అందుబాటులో ఉన్న మనీ రిస్టోరేషన్ మాడ్యూల్ (ఎంఆర్ఎం), గ్రీవెన్స్ రెడ్రెసల్ మాడ్యూల్ (జీఆర్ఎం) గురించి ఉద్యోగులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డీఐ ధనుంజయ, ఎస్ఐ ప్రేమ్‌సాగర్, పీసీలు నరేష్, సుబ్బారెడ్డి, డబ్ల్యూపీసీ నాజియా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఈక్ఐసీ కంపెనీ ఉద్యోగులు సైబర్ అవగాహన కార్యక్రమంలో చురుగ్గా పాల్గొన్నారు.

## ముధోల్ ఆర్టీసీ బస్టాండ్ భూ సర్వే



ముధోల్: 12ఆగస్టు(తెలంగాణ పత్రిక)

నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ ఆర్టీసీ బస్టాండ్ ను అధికారులు బుధవారం భూ సర్వే ను చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదేశా ల మేరకు రెవెన్యూ, పోలీసు,ఆర్టీసీ సిబ్బంది బస్టాండ్ ప్రాంగణంలోఉన్న స్థలాన్ని సర్వేయర్,అధికారులు కొలతలను చేపట్టారు. బస్టాండ్ కు పరిమితి ఉన్న స్థల నాలుగు దిక్కు ల హద్దులను గుర్తించారు. గుర్తించి న హద్దుల వివరాలను ఉన్నతాధికా రులకు నివేదికలను పంపించి త్వర లో ఇరు ప్రక్కల యజమానులకు నోటీసులను అందజేసి తుది విచార ణ చేపడతామన్నారు.ఆర్టీసీ బస్టాం డ్ స్థలాన్ని అక్రమాలకు గురికాకుం డా చర్యలు తీసుకుంటామని భైంసా డిపో మేనేజర్ హరిప్రసాద్ తెలిపా రు. ఈ కార్యక్రమంలో డిటి తెలంగ్ రావు,రెవెన్యూ ఇన్స్పెక్టర్ సత్యనా రాయణ పటేల్,ఎస్సై బిట్ల పెర్సిస్, ఆర్టిసి ఎస్సై అకన్, సూపర్డెంట్ అజ్మీరసరియా,ఎంపీవో శివకుమా ర్, పంచాయతీ ఈవో అన్వర్ అలీ,పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్





బీరుపూర్, ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలానికి చెందిన 18 మందికి సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 10 లక్షల రూపాయల విలువగల చెక్కులను నర్సింహులపల్లి గ్రామంలోని యాదవ సంఘం కమ్యూనిటీ హాల్ లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చెక్కులను పంపిణి చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లడుతూ బీర్పూర్ మండలానికి కస్తూర్బా పాఠశాల మంజూరు చేయటం జరిగిందని 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ మంజూరుతో నాణ్యమైన వైద్య సదుపాయాలు ఉన్నాయని అన్నారు. బీర్పూర్ ఘాట్ రోడ్డు డబుల్ రోడ్డు మంజూరు అయిందని నెల రోజుల్లో పనులు ప్రారంభం కానున్నాయని తెలిపారు. రోళ్లవాగు ప్రాజెక్ట్ పనులు త్వరిత గతిన పూర్తి చేస్తామని అటవీ ఇరిగేషన్ అధికారులు ప్రాజెక్ట్ పనులను నిరంతరం పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. త్వరలోనే వృద్ధాప్య పింఛన్లు కూడ మంజూరు అవుతాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సుజాత ఎంపీడీఓ భీమేష్ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు అర్షకోట రాజగోపాల్ రావ్ పాక్స్ చైర్మెన్లు నవీన్ రావు రాంచందర్ రావ్ స్తానిక సర్పంచ్ సృజన వివిధ గ్రామాల సర్పంచులు ఉప సర్పంచులు అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పేకాట ఆడుతూ డీసీసీబీ చైర్మన్ పట్టుబాటు



తెలంగాణ పత్రిక, మేడ్చల్, ఆగస్టు 12:

మెదక్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి పేకాట ఆడుతూ పోలీసులకు పట్టుబడ్డారు. పేట్‌బషీరాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కొంపల్లిలో బుధవారం రాత్రి పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో పోలీసులు ఆకస్మికంగా దాడి చేయగా ఆయనతో పాటు మరికొందరిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. భారీగా నగదు స్వాధీనం కొంపల్లిలోని ఓ నివాసంలో గుట్టుచప్పుడు కాకుండా పేకాట నిర్వహిస్తున్నారన్న సమాచారం మేరకు పోలీసులు తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా దేవేందర్‌రెడ్డితో పాటు పలువురు పేకాట ఆడుతున్నట్లు గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి నగదు, పేకాట ముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిసింది. అనంతరం వారిని పోలీస్‌స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసే ప్రక్రియ చేపట్టారు. గతంలోనూ కేసు చిట్టి దేవేందర్‌రెడ్డి పేకాట ఆడుతూ పోలీసులకు పట్టుబడటం ఇది రెండోసారి అని సమాచారం. గతంలోనూ ఆయనపై జూదానికి సంబంధించిన కేసు నమోదైనట్లు తెలుస్తోంది. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న వ్యక్తి మరోసారి పేకాట వ్యవహారంలో పోలీసులకు చిక్కడం స్థానికంగా, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. అయితే ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు, స్వాధీనం చేసుకున్న నగదు ఎంత, ఎంతమందిపై కేసు నమోదు చేశారన్న విషయాలను పోలీసులు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది.

# సీతారాం ఏచూరి ఆశయాల సాధనకు వామపక్ష, ప్రజాస్వామ్య శక్తులు ఐక్యంగా ఉద్యమించాలి



తెలంగాణ పత్రిక దమ్మపేట ఆగస్టు 12

దమ్మపేట: సీపీఎం మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి, మార్క్సిస్టు మేధావి సీతారాం ఏచూరి 74వ జయంతి సందర్భంగా సీఐటీయూ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. బుధవారం స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కన్వీనర్ మురహరి రఘు మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న మతోన్మాదం, కార్పొరేట్ శక్తుల ఆధిపత్యానికి వ్యతిరేకంగా వామపక్ష, ప్రజాస్వామ్య, లౌకిక శక్తులు ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. సీతారాం ఏచూరి విద్యార్థి దశలోనే ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించారని, ఎస్ఎఫ్ఐ జాతీయ అధ్యక్షుడిగా పనిచేశారని తెలిపారు. 1975 ఎమర్జెన్సీ సమయంలో అరెస్టై, ఇందిరాగాంధీ విధించిన ఎమర్జెన్సీని తీవ్రంగా వ్యతిరేకించిన ఏచూరి అనంతరం సీపీఎం పూర్తికాల కార్యకర్తగా, కేంద్ర కమిటీ సభ్యుడిగా, పొలిట్‌బ్యూరో సభ్యుడిగా, జాతీయ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించారని గుర్తుచేశారు. రెండుసార్లు రాజ్యసభ సభ్యుడిగా ప్రజల సమస్యలను పార్లమెంట్‌లో బలంగా వినిపించారని తెలిపారు. దేశాభివృద్ధి అంటే కేవలం కార్పొరేట్ సంస్థల అభివృద్ధి కాదని, సామాన్య ప్రజల సంక్షేమమే నిజమైన అభివృద్ధి అని సీతారాం ఏచూరి స్పష్టం చేసేవారని రఘు అన్నారు. బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న మతోన్మాద, కార్పొరేట్ అనుకూల విధానాలు ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలు, లౌకికత్వానికి ప్రమాదకరంగా మారాయని విమర్శించారు. ఈ విధానాలను అడ్డుకోవడానికి ప్రజాస్వామ్య, లౌకిక శక్తుల ఐక్యతే మార్గమని, ఏచూరి చూపిన మార్గంలో ప్రజా ఉద్యమాలను బలోపేతం చేయాలని కోరారు. కార్మికులు, రైతుల పట్ల ఎన్డీఏ ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయాలని రఘు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సత్యవతి, ఈశ్వరమ్మ, సత్యవేణి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తపల్లిలో ఏంఆర్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక



-అధ్యక్షులుగా రేణి సంతోష్, ప్రధాన కార్యదర్శిగా రేణి సాయిలు

కోటగిరి తెలంగాణ పత్రిక ఆగస్టు 12.

కోటగిరి మండలంలోని కొత్తపల్లి గ్రామంలో కోటగిరి మండల ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో కొత్తపల్లి ఏంఆర్పీఎస్ నూతన గ్రామ కమిటీని ఏకీగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా రేణి సంతోష్, ఉపాధ్యక్షులుగా రేణి ప్రశాంత్, ప్రధాన కార్యదర్శిగా రేని సాయిలు ముఖ్య సలహాదారులుగా సాయిలు (బాజిరెడ్డి)ని ఏకిగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని కోటగిరి ఎమ్మార్పీఎస్ మండల నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమం సందర్భంగా అధ్యక్షులు సంతోష్





మాట్లాడుతూ... ఎమ్మార్పీఎస్ గ్రామ కులస్తులందరూ కలిసి మాపై నమ్మకం ఉంచి గ్రామ నూతన అధ్యక్ష ఉపాధ్యక్షులుగా కార్యవర్గ సభ్యులకు ఏకీగ్రీవంగా ఎన్నుకున్నందుకు గాను నిరంతరం అందుబాటులో ఉంటూ ఎటువంటి గ్రామ సమస్యలు వచ్చిన పరిష్కరించుటకు అందుబాటులో ఉంటూ పరిష్కరిస్తామనీ తెలిపారు. ఈ నూతన కమిటీలో పాల్గొన్నవారు కోటగిరి ఎమ్మార్పీఎస్ మండల నాయకులు పేగు లాలయ్య కన్నం శ్రీనివాస్ గవ్వల అశోక్ కొండాపూర్ పోశెట్టి గ్రామ యువకులు సంజీవ్ శంకర్ సైదయ్య పండు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్‌కు దూరంగాక్రీడలకు చేరువగా యువత ముందుకు సాగాలి

**-ఆరోగ్యవంతమైన సమాజం కోసం 'రన్ ఫర్ హెల్త్'లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొనాలి**
**-డ్రగ్స్‌కు దూరం. మారథాన్‌కు స్వాగతం**
**-పెద్దపల్లి ఐడీఓసీలో కరీంనగర్ హాఫ్ మారథాన పోస్టర్‌ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**



పెద్దపల్లి, ప్రతినిధి ఆగష్టు12 ( తెలంగాణ పత్రిక )

డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ క్రీడలు, వ్యాయామాలను జీవితంలో భాగంగా చేసుకొని యువత ఆరోగ్యకరమైన జీవన విధానం వైపు ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు.ఆరోగ్యవంతమైన సమాజం, డ్రగ్స్ రహిత యువతే లక్ష్యంగా సెప్టెంబర్ 27న నిర్వహించనున్న నాలుగో కరీంనగర్ హాఫ్ మారథాన్ పోస్టర్‌ను పెద్దపల్లి ఐడీఓసీలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షఆవిష్కరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూయువత డ్రగ్స్‌కు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు. క్రీడలు, వాకింగ్, జాగింగ్, రన్నింగ్ వంటి శారీరక వ్యాయామాలను నిత్య జీవితంలో భాగంగా చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవడంతో పాటు చురుకైన జీవనశైలిని కొనసాగించవచ్చని తెలిపారు.డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నిర్వహిస్తున్న హాఫ్ మారథాన్‌లో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన అలవాట్లను ప్రోత్సహించేందుకు ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు.

**డ్రగ్స్‌కు దూరంగా.క్రీడలకు చేరువగా**

యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి క్రీడలు, వ్యాయామం వంటి సానుకూల కార్యకలాపాలపై దృష్టి సారించాలని కలెక్టర్ సూచించారు. ప్రతిరోజూ నడక, పరుగు, వ్యాయామం వంటి వాటిని జీవితంలో భాగంగా చేసుకోవాలని తెలిపారు. ఆరోగ్య పరిరక్షణతో పాటు సమాజంలో డ్రగ్స్ వ్యతిరేక అవగాహన పెంపొందించడంలో యువత కీలక పాత్ర పోషించాలన్నారు.హాఫ్ మారథాన్‌లో యువతతో పాటు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు. డ్రగ్స్‌కు దూరంగా ఉంటూ ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవలంబించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డీఎంఓ ప్రవీణ్ రెడ్డి, కేఆర్‌సీఏ అధ్యక్షులు శ్రీ పసుల మహేష్, శ్రీ మహిపాల్ రెడ్డి, శ్రీ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సరస్వతీ శిశు మందిర్ లో అరటి మొక్కలు నగర మేయర్ శ్రీ కొలగాని శ్రీనివాస్

(తెలంగాణ పత్రిక ప్రతినిధి ఆగస్టు 12 కరీంనగర్)



నగరంలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాల ప్రాంగణంలో నగర మేయర్ అరటి మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణ పచ్చదనం పెంపొందించడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొంటూ పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటే కార్యక్రమం మేయర్ ప్రారంభించారు ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మొక్కలను నాటడం మాత్రమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు పర్యావరణ పరిరక్షణలో విద్యార్థుల పాత్ర ఎంతో ముఖ్యమని చిన్నప్పటి నుంచే ప్రకృతి పట్ల ప్రేమ, చెట్ల పట్ల, బాధ్యత భావం అలవర్చుకోవాలని సూచించారు. పాఠశాలలో విద్యతోపాటు సామాజిక బాధ్యతలను పెంపొందించే కేంద్రాలుగా ఉండాలని ఆయన అన్నారు అనంతరం విద్యార్థులకు సువర్ణప్రాసన చుక్కలు వేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్యం రోగనిరోధక శక్తి పెంపొందించేందుకు నిర్వహించే ఆరోగ్య కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు విద్యార్థులు ఆరోగ్యవంతంగా క్రమశిక్షణతో ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు పాఠశాల యాజమాన్యం నిర్వహిస్తున్న విద్య, ఆరోగ్య, పర్యావరణ కార్యక్రమాలను మేయర్ అభినందించారు విద్యార్థుల సమగ్ర వికాసానికి ఉపాధ్యాయులు చేస్తున్న కృషి ప్రశంసనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు గుగ్గిల్లపు రమేష్, ఏపీపీ, మాసం గణేష్, దేవసాని సరస్వతి, సత్యనారాయణ, మరియు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్‌రూమ్ కాలనీ సమస్యలపై ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు వినతి

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) ఆగష్టు 12



డబుల్ బెడ్‌రూమ్ కాలనీ 4000 లొకేషన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను కాలనీవాసులు కలిశారు.ఈ సందర్భంగా కాలనీలోని స్ట్రీట్ లైట్లు, రోడ్ల పరిస్థితి, రోడ్లపై ఏర్పడిన గుంతలు,మురుగునీటి మోర్లు తదితర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కాలనీవాసుల సమస్యలను సానుకూలంగా విన్న ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, రోడ్లపై ఉన్న గుంతలను రెండు రోజుల్లో మట్టితో పూడ్చి తాత్కాలికంగా సమస్యను పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అలాగే స్ట్రీట్ లైట్ల సమస్యపై సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని, మున్సిపల్ అధికారులతో మాట్లాడి మురుగునీటి మోర్ల మరమ్మతులు కూడా చేపట్టేలా చూస్తామని ఎమ్మెల్యే తెలిపారు. కాలనీలో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, డబుల్ బెడ్‌రూమ్ కాలనీవాసుల తరఫున నిలబడి ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. కాలనీ సమస్యలపై సానుకూలంగా స్పందించి తక్షణ పరిష్కారానికి హామీ ఇచ్చిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌కు 4000 లొకేషన్ డబుల్ బెడ్‌రూమ్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, కాలనీవాసులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో 4000 లొకేషన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొల్లారపు స్వామి, ఉపాధ్యక్షురాలు కంటే విజయ, క్యాషియర్ శివాజీ, అలాగే కాలనీవాసులు హైట్ల లక్ష్మీనారాయణ, వినోద్, ఎం.డి. కైసర్, సుశీల తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ ఆధ్వర్యంలో తిరంగా ర్యాలీ

పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య :





ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా అభియాన్ లో భాగంగా ఈ రోజు తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామంలో బీజేపీ తొర్రూరు రూరల్ మండలం అధ్యక్షులు గట్టు రాంబాబు ఆధ్వర్యంలో జాతీయ జెండాలు చేతబూని పెద్ద ఎత్తున విద్యార్థులతో కలిసి తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.స్థానిక హైస్కూల్ నుంచి బస్టాండ్ సెంటర్ వరకూ తిరంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది.ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భరతమాత దాస్య శృంఖలాలు తెంచడం కోసం జరిగిన స్వాతంత్ర్య సంగ్రామంలో అసువులు బాసిన లక్షలాదిమంది దేశభక్తుల త్యాగాలను స్మరించుకుంటూ రాబోయే తరాలకు ఆనాటి స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాడిన అమరుల వీరోచిత పోరాట స్ఫూర్తిని అందించడానికి దేశ వ్యాప్తంగా తిరంగ ర్యాలీ నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. ప్రతీ ఒక్కరూ ఇంటిపై త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి దేశభక్తిని చాటి చెప్పి అమరులకు నివాళులు అర్పించడం ప్రతీ ఒక్క భారతీయుని కర్తవ్యం అని తెలిపారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు నాయకులు అమ్మాపురం గ్రామ ఉప సర్పంచ్ సిరిపాటి విశాల్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిమ్మల సంపత్, మండల ప్రధాన కార్యదర్శి గుగులోత్ భాస్కర్ నాయక్, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు గుండా సురేష్, బూత్ అధ్యక్షులు డొనుక శ్రీరాములు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అభివృద్ధి ప్రణాళికపై అవగాహన

తానూర్:12ఆగస్టు(తెలంగాణ పత్రిక)



గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపకల్పనపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శ్రీధర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు తాగునీరు, పారిశుద్ధ్యం ,విద్య, వైద్యం, రహదారులు ,ఉపాధి కల్పన వంటి అంశాలను ప్రాధాన్యతగా తీసుకొని ప్రణాళికలు రూపొందించాలని సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా రూపొందించిన అభివృద్ధి ప్రణాళిక ద్వారా గ్రామాల సమగ్రాభివృద్ధి సాధ్యమవుతుందని సమన్వయంతో పనిచేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ అమీర్ ఖాన్, ఎంఈఓ నరేందర్, ఏపీఎం సులోచన, ఏపీఓ శివలింగం, పంచాయతీ కార్యదర్శులు, తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులకు షూస్ పంపిణీ



తానూర్:12ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంలోని పీఎం శ్రీ జెడ్పీఎస్ఎస్ పాఠశాలలో బుధవారం విద్యార్థులకు షూస్ పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిబాబు షూస్ లు అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరుకావాలని, చదువులో రాణించి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు.షూస్ అందుకోవడంతో విద్యార్థులు సంతోషం వ్యక్తం చేశారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సాహస వీరుడు ఎర్ర సత్యం ముదిరాజ్ వర్ధంతి వేడుకలు



జగిత్యాల టౌన్, ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల జిల్లా కేంద్రంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు సాయిని పాపన్న ఆధ్వర్యంలో సాహస వీరుడు ఎర్ర సత్యం ముదిరాజ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం పాపన్న మాట్లాడుతూ పేదోళ్ల కంచంలో బువ్వ పెట్టి ఆకలి లేని సమాజం కోసం శ్రమ జీవుల ఆత్మ గౌరవం కోసం ప్రతి పేదవాడి కంచంలో మెతుకై నిలిచిన ప్రజా నాయకుడు ఎర్ర సత్యం ముదిరాజ్ అని పేదవాడి కడుపు నిండినప్పుడే అసలైన రాజ్యం వస్తుందని కూడు గూడు భూమి భూక్తి కోసం రణభేరి మోగించిన సాహస వీరుడు ఎర్ర సత్యం ముదిరాజ్ అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కోలాగాని శ్రీనివాస్ పట్టణ ప్రధాన కార్యదర్శి గుమ్ముల శ్రీనివాస్ జగిత్యాల్ మండల్ ప్రెసిడెంట్ ఆరె శేఖర్ పట్టణ ఉపాధ్యక్షుడు ఎర్ర రమేష్ పెగడపల్లి మండల్ అధ్యక్షుడు గోనె మధుకర్ జిల్లా యూత్ అధ్యక్షుడు దీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాభివృద్ధి కమిటీ సమావేశం



ముధోల్:12ఆగస్టు(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్ లో గ్రామాఅభివృద్ధి కమిటీ సమావేశాన్ని బుధవారం అధ్యక్షులు వరగంటి విట్టల్, సభ్యులు, గ్రామ పెద్దల ఆధ్వర్యంలో నిర్వహించారు. రానున్న శ్రావణమాసం పురస్కరించుకొని ఆలయాల్లో అన్నదాన కార్యక్రమాలు, పూజల పై చర్చించారు. పురాతన ఆలయం జటా శంకర్ వద్ద అన్నదాన కార్యక్రమాలను చేపట్టడం పై ముందస్తుగా ప్రణాళికలు పై మాట్లాడారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆస్పత్రి నుండి జటాశంకర ఆలయం వరకు సిటీ లైన్ ఉన్నప్పటికీ విద్యుత్ దీపాలు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని వాటిని పునరుద్ధరించాలన్నారు. ఆర్అండ్ బి రోడ్డు నుండి ఆలయం వరకు సిసి రోడ్డు నిర్మాణం,ఆలయ పరిసరాల్లో షెడ్డు నిర్మాణం చేపట్టాలని సర్పంచ్ షబానా ఏజాజోద్దీన్ కు వినతి పత్రాన్ని అందజేశారు. సానుకూలంగా స్పందించిన సర్పంచ్ సమస్యలను పరిష్కరిస్తానన్నారు.ఈ కార్యక్రమం లో వీడిసి అధ్యక్షులు కార్యవర్గ సభ్యులు వెంకటేష్,లక్ష్మణ్, గంగారం, నాగేష్, సాయినాథ్, బాబు, ఆనందరావు పటేల్, కేర్భ, వెంకటపూర్ పోతన్న, ఏ నాగేష్, పండరి, మాజీ సర్పంచ్ అనిల్, వీడిసి కార్యవర్గ సభ్యులు మాజీ ఉప సర్పంచ్ లు గడ్డం సుభాష్, దశరథ్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక


## ఎల్ వో సి కాపీని అందచేసిన ముధోల్ మాజీ శాసనసభ్యులు విఠల్ రెడ్డి



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక)

తానుర్ మండలంలోని దాగం గ్రామానికి చెందిన పిక్కల్కర్ చిన్న లక్ష్మణ్ గారికి ఆరోగ్యం బాగాలేక నిమ్స్ ఆస్పత్రిలో చేరడం జరిగింది. ఈ విషయాన్ని మాజీ శాసనసభ్యులు గారికి వివరించగా వారు మన ఇంచార్జ్ మంత్రి దృష్టికి తీసుకువెళ్లి వైద్య ఖర్చుల కోసం 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ ఓ సి కాపీని అందజేయడం జరిగింది. ఎల్ వో సి ని మంజూరు చేసి ఇచ్చినందుకు మన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మరియు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఇన్చార్జి మంత్రి గౌరవనీయులు జూపల్లి కృష్ణారావు కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన ముధోల్ మాజీ శాసనసభ్యులు జి.విఠల్ రెడ్డి ఈ కార్యక్రమం లో మాజీ జడ్పీటీసీ ఉత్తమ్ బాలేరావు,దాగం సర్పంచ్ గాడేకర్ సాయినాథ్, పిక్కల్కర్ గోవింద్,రాజు, మీనాజీ బాలాజీ పి, రాము, హల్ద సర్పంచ్ దేవేందర్ మరియు తదితరులు ఉన్నారు.

## మిర్యాలగూడలో ఘనంగా ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు




మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 12:(తెలంగాణ పత్రిక):-

ంర్యాలగూడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎండీ సారియా అనే విద్యార్థిని జెండాను ఆవిష్కరించారు. అనంతరం సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు పొదిల శ్రీనివాస్ జిల్లా యాదగిరి లను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఏఐఏస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు జిల్లా యశ్వంత్ మాట్లాడుతూ గత 91 హేళ్లుగా విద్యార్థుల హక్కుల కోసం రాజీలేని పోరాటాలను నిర్వహిస్తు ఒదన్నారు. ప్రభుత్వం పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్లు ఫీజు రియంబర్స్మెంట్ ను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సంతోష్ , రామ్ చరణ్, అబ్దుల్ ఐయఫ్ నాయకులు ఆకారపు లోకేశ్, కార్తీక్, బంటు లోకేశ్, అలగే విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై పెట్టాలి

-తెలంగాణ బీసీ సంక్షేమ శాఖ మంత్రి నీ కలిసిన రజక సంఘం నాయకులు



నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక)

బుధవారం హైదరాబాద్ లోని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని కల్సి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై పెట్టాలని కోరడం జరిగినది, అదె విధంగా రజక భవన్, మరియు రజక జాతి సంక్షేమం గురించి పెద్ద పీట వేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగినది. ఇట్టి విషయం పై మంత్రి సానుకూల ంగస్పందించారు. ఇ కార్య క్రమం తెలంగాణ రాష్ట్ర మహిళా కమిషనర్ సభ్యురాలు చిట్యాల శ్వేత ఐలమ్మ మనుమరాలు గారి ఆధ్వర్యంలో కలవడం జరిగినది. ఇ కార్య క్రమంలో, చిట్యాల ఐలమ్మ ప్రజా సంక్షేమ సంఘం అధ్యక్షుడు చిట్యాల సంపత్, నాయకులు సుంకేట పోశెట్టి,కిష్టయ్య, పి. శ్రీనివాస్ తది తరులు పాల్గొన్నారు.

# మహిళలతోనే సమాజంలో సమగ్ర మార్పు

-ప్రతి ఉద్యమంలో మహిళల పాత్ర కీలకం

-తెలంగాణ రక్షణ సేనలో మహిళలకు సముచిత స్థానం

-జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్

కరీంనగర్, ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక):




సమాజంలో సమగ్ర మార్పు తీసుకురావడంలో మహిళల పాత్ర అత్యంత కీలకమని తెలంగాణ రక్షణ సేన జిల్లా బాధ్యుడు గుంజపడుగు హరిప్రసాద్ అన్నారు. రాజకీయ, సామాజిక రంగాల్లో మహిళలు మరింత చురుకైన పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. తెలంగాణ రక్షణ సేన జిల్లా నాయకురాలు కొరిమి పద్మ ఆధ్వర్యంలో నగరానికి చెందిన పలువురు మహిళలు తెలంగాణ రక్షణ సేనలో చేరారు. ఈ సందర్భంగా వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూ మహిళల భాగస్వామ్యంతోనే ప్రజా ఉద్యమాలు మరింత బలోపేతం అవుతాయని అన్నారు. తెలంగాణ ప్రజల హక్కులు, మహిళల భద్రత, సామాజిక న్యాయం, బలహీన వర్గాల సంక్షేమం కోసం పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు కవితమ్మ నాయకత్వంలో ప్రజల పక్షాన నిరంతరం పోరాడుతామని తెలిపారు. పార్టీలో చేరిన ప్రతి మహిళకు సముచిత స్థానం కల్పించి, రానున్న రోజుల్లో తగిన బాధ్యతలు అప్పగిస్తామని చెప్పారు. ప్రజా సమస్యలపై చేపట్టే ఉద్యమాల్లో మహిళలను భాగస్వాములను చేస్తామన్నారు. మహిళలు పెద్ద సంఖ్యలో పార్టీలో చేరడం ద్వారా మహిళా శక్తి మరింత బలోపేతం అవుతుందని, జిల్లాలో పార్టీని అన్ని విభాగాల్లో పటిష్టం చేసేందుకు కృషి చేస్తామని హరిప్రసాద్ తెలిపారు. పార్టీలో చేరిన మహిళలకు హృదయపూర్వక స్వాగతం పలుకుతూ, వారి సహకారంతో ప్రజా సమస్యలపై మరింత బలమైన ఉద్యమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నియోజకవర్గ ఇన్చార్జి అంకం శివరాణి, జిల్లా సీనియర్ నాయకులు రంగరవేణి లక్ష్మణ్, బాసవేణి రాజేందర్, జంపాల రీతిష్ తదితరులు పాల్గొన్నారు.

# కేంద్రీయ విద్యాలయ అడ్మిషన్లలో పారదర్శకత ఏదీ

-ధ్రువపత్రాలు సరిగ్గా లేకున్నా దరఖాస్తుల స్వీకరణ..అర్హులైన విద్యార్థులకు అన్యాయం జరిగే అవకాశం...!

జగిత్యాల జిల్లా,(తెలంగాణ పత్రిక),ఆగస్టు 12.




జగిత్యాల జిల్లా చెల్గల్లో ఏర్పాటు చేయనున్న కేంద్రీయ విద్యాలయం అడ్మిషన్ ప్రక్రియపై పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రస్తుతం జగిత్యాల పట్టణంలోని పాత ఎస్పీ కార్యాలయం, ధరూర్ క్యాంపు ప్రాంగణంలో తాత్కాలికంగా అడ్మిషన్ ప్రక్రియ కొనసాగుతోంది. అయితే దరఖాస్తుల స్వీకరణ, ధ్రువపత్రాల పరిశీలన విషయంలో అధికారుల నిర్వహణ, పర్యవేక్షణ లోపాలు కనిపిస్తున్నాయని పలువురు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. అవసరమైన ధ్రువపత్రాలు సక్రమంగా లేకపోయినా దరఖాస్తులను స్వీకరిస్తున్నారని, ఇప్పటివరకు ఒక్క దరఖాస్తు కూడా తిరస్కరణకు గురికావడం లేదని ఆరోపిస్తున్నారు. దీంతో అర్హతలేని దరఖాస్తులు సైతం భారీ సంఖ్యలో చేరుతున్నాయని, ఫలితంగా వేలాదిగా అప్లికేషన్లు పేరుకుపోతున్నాయని పేర్కొంటున్నారు. ఇలా దరఖాస్తుల సంఖ్య పెరగడం వల్ల నిజంగా అర్హత కలిగిన విద్యార్థులకు అడ్మిషన్ విషయంలో అన్యాయం జరిగే అవకాశం ఉందని ఆందోళన వ్యక్తమవుతోంది. మరోసారి ధ్రువపత్రాల పరిశీలన చేయాలి ఇప్పటికైనా ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మరోసారి సమగ్రంగా పరిశీలించి, నిబంధనలకు అనుగుణంగా లేని ధ్రువపత్రాలు కలిగిన దరఖాస్తులను తొలగించాలని విద్యార్థులు, తల్లిదండ్రులు కోరుతున్నారు.అర్హత ప్రమాణాలను కచ్చితంగా అమలు చేస్తూ, పూర్తిగా పారదర్శకంగా అడ్మిషన్ ప్రక్రియ నిర్వహించాలని సంబంధిత అధికారులను విజ్ఞప్తి చేస్తున్నారు. అర్హులైన విద్యార్థులకు ఎలాంటి అన్యాయం జరగకుండా అధికారులు తక్షణమే స్పందించి దరఖాస్తుల పరిశీలనపై స్పష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఈత మొక్కలతో గౌడ సంఘం హరిత సంకల్పం







-గీత కార్మికుల సంక్షేమానికి ఈత వనాల పెంపు

-ఎక్సైజ్ ఎస్ఐ విజయ్ సిద్ధార్థ ఆధ్వర్యంలో వనమహోత్సవం

వెల్దుర్తిమండల ప్రతినిధి,ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక):

గీత వృత్తి సంరక్షణతో పాటు గీత కార్మికుల జీవనోపాధికి అండగా నిలిచేలా ఈత వనాల పెంపకానికి ప్రాధాన్యం ఇవ్వాలని రామాయంపేట ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వనమహోత్సవంలో గౌడ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. వెల్దుర్తి మండల కేంద్రంలో బుధవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్ఐ విజయ్ సిద్ధార్థ ఆధ్వర్యంలో గౌడ సంఘం నాయకులు ఈత మొక్కలు నాటారు.ఈ సందర్భంగా ఎక్సైజ్ ఎస్ఐ విజయ్ సిద్ధార్థ మాట్లాడుతూ.. గీత వృత్తిని పరిరక్షించడంతో పాటు భవిష్యత్ తరాలకు ఈత వనాలను అందుబాటులో ఉంచాలనే లక్ష్యంతో గౌడ సంఘం ఆధ్వర్యంలో సుమారు 500 ఈత మొక్కలను నాటినట్లు తెలిపారు. ఈత చెట్ల పెంపకం వల్ల పర్యావరణ పరిరక్షణతో పాటు గీత కార్మికుల జీవనోపాధికి మరింత భరోసా కలుగుతుందని పేర్కొన్నారు. ఈత చెట్లను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, నాటిన మొక్కలను కాపాడేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గీత వృత్తి అభివృద్ధికి అవసరమైన చర్యలకు ఎక్సైజ్ శాఖ తరపున సహకారం అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్దుర్తి సర్పంచ్ దండం ఆదర్శ్, పంచాయతీ కార్యదర్శి కృష్ణ,ఉప సర్పంచ్ శ్రావణ్ కుమార్, వెల్దుర్తి గౌడ సంఘం నాయకులు జగ్గముత్తా గౌడ్, శాకారం శ్రీనివాస్ గౌడ్ ,పొన్నం పోతా గౌడ్ ,నాల చెరువు రవీందర్ గౌడ్, చింతకుంట శేఖర్ గౌడ్ , చంద్రశేఖర్ గౌడ్ ,రవీందర్ గౌడ్ ,దేవేందర్ గౌడ్, గౌర గౌడ్ మరియు గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు

# పేద మధ్యతరగతి విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్న రాష్ట్ర ప్రభుత్వం

-విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తున్న తెలంగాణ ప్రభుత్వం

-డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు మూడవత్ రవి నాయక్ ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

మిర్యాలగూడ ప్రతినిధి// ఆగస్టు 12:(తెలంగాణ పత్రిక):-




మిర్యాలగూడ పట్టణంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సమావేశం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షుడు జగన్ నాయక్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ఖమ్మంపాటి శంకర్ మూడవత్ రవి నాయక్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పేద విద్యార్థులకు విద్య అందని ద్రాక్షలా మారుస్తుందని ఆరోపించారు. ఇప్పటికీ రాష్ట్రంలో బకాయిలో ఉన్న 10,500 కోట్ల స్కాలర్షిప్లు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయకుండా విద్యార్థుల పట్ల సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడం వల్ల పై చదువులకు పేద విద్యార్థులు వెళ్లాలంటే కళాశాల యజమాన్యం రియంబర్స్మెంట్ కడితేనే సర్టిఫికెట్లు ఇస్తామని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ప్రభుత్వానికి ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవట్లేదని ఆరోపించారు. ప్రభుత్వం విద్య బలోపేతానికి రాబోయే అసెంబ్లీ బడ్జెట్లో అధిక నిధులు కేటాయించి ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలని కోరారు. ప్రభుత్వ విద్య బలోపేతానికి ఎస్ఎఫ్ఐ కార్యకర్తలు సైనికుల పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి కుర్ర సైదా నాయక్, ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు వీరన్న, సంపత్, లోహి, ఝాన్సీ, ఎస్ఎఫ్ఐ డివిజన్ కమిటీ సభ్యులు కార్తీక్, సమీర్, హనుమంతు, వెంకటేష్, చరణ్ పాల్గొన్నారు.

# నిర్దేశిత గడువులోగా పనులు పూర్తి చేసి పరిసరాలను ఆకర్షణీయంగా సుందరీకరించాలి







-జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఆగస్టు 12:

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఈ నెల 16వ తేదీన ములుగు జిల్లా పర్యటన సందర్భంగా అన్ని ఏర్పాట్లను నిర్దేశిత గడువులోగా వేగవంతంగా పూర్తి చేయడంతో పాటు పరిసరాలను ఆకర్షణీయంగా సుందరీకరించాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్‌తో కలిసి జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలోని హెలిప్యాడ్‌ను, గట్టమ్మ వద్ద ఏర్పాటు చేసిన పైలాన్ నిర్మాణం పనులను పరిశీలించి, గట్టమ్మ దేవాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కలెక్టర్ హెలిప్యాడ్ వద్ద చేపడుతున్న బారికేడింగ్, వీవీఐపీ వేచి ఉండే టెంట్, భద్రతా ఏర్పాట్లతో పాటు పైలాన్ నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని, ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ సూచించారు. పైలాన్ నిర్మాణంతో పాటు ఇతర పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేసి, పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ఆకర్షణీయంగా సుందరీకరించాలని ఆదేశించారు. గట్టమ్మ దేవాలయ పరిసరాల పరిశుభ్రత, సుందరీకరణ, వాహనాల పార్కింగ్ స్థలాలు, భద్రత తదితర అంశాలను సమీక్షించి, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం నూతన సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయాన్ని పరిశీలించారు. కలెక్టరేట్ ఆవరణలో నిర్మిస్తున్న పైలాన్ పనుల పురోగతిని పరిశీలించి, పనులను వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లోని సమావేశ మందిరం, స్టేట్ బోర్డ్ ఛాంబర్, జిల్లా కలెక్టర్ ఛాంబర్ తో పాటు వివిధ కార్యాలయ గదులను పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యటన నాటికి అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసి, కార్యాలయాలు, పరిసరాలను పరిశుభ్రంగా, ఆకర్షణీ యంగా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ సీహెచ్ మహేందర్ జి, ఆర్డీవో కృష్ణవేణి, మునిసిపల్ కమిషనర్ సంపత్ కుమార్, డీఎస్పీ రవీందర్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ శాఖల ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ములుగు తహసీల్దార్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మిర్యాలగూడ నియోజకవర్గంలోని పలు పార్థివ దేహాలకు నివాళులు ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 12:(తెలంగాణ పత్రిక):-

మిర్యాలగూడ నియోజకవర్గంలోని పలువురు మృతి చెందగా వారి కుటుంబాలను కలిసి పరామర్శించి, వారి కుటుంబ సభ్యులకు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా తిప్పర్తి గ్రామంలోలి నకిరేకల్ శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ వేముల వీరేశం వ్యక్తిగత సహాయకులు ఉగ్గిది శ్రీనివాస్ తండ్రి ఉగ్గిది పెద్ద మల్లయ్య స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి వారి స్వగ్రామానికి వెళ్లి, పెద్ద మల్లయ్య పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను కలసి వారిని పరామర్శించి, మనోధైర్యం చెప్పారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, మృతుడి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థించారు. అనంతరం మిర్యాలగూడ పట్టణంలోని



నందిపాడు ప్రాంతంలో మాజీ కౌన్సిలర్ తూడి అశోక్ రెడ్డి స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులతో కలిసి వారి స్వగృహానికి వెళ్లి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన సానుభూతిని తెలియజేశారు. అదే విధంగా మిర్యాలగూడ పట్టణంలోని సీతారాంపురం 43వ వార్డుకు చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు షేక్ రషీదా బేగం స్వర్గస్తులైన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే బిఎల్ఆర్ వారి కుటుంబ సభ్యులను కలిసి వారిని పరామర్శించి, పార్థివ దేహానికి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, ఈ కష్ట సమయంలో వారికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ప్రజల కష్టసుఖాల్లో ఎల్లప్పుడూ అండగా ఉంటూ, ఆపద సమయంలో బాధిత కుటుంబాలకు తన వంతు సహకారం అందిస్తానని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి పేర్కొన్నారు. వారితో పాటు స్థానిక ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా సమన్వయంతో పనిచేయాలి



-అవసరాలకు అనుగుణంగా సిబ్బంది నియామకం, సర్దుబాటు పూర్తి చేయాలి

-ఆసుపత్రుల్లో పారిశుధ్యం, బయోమెడికల్ వ్యర్థాల నిర్వహణపై ప్రత్యేక దృష్టి

-పెద్దపల్లి ఐడీఓసీలో వైద్యారోగ్య శాఖ పనితీరుపై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి,ప్రతినిధి ఆగష్టు 12 ( తెలంగాణ పత్రిక )

జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వైద్యారోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సూచించారు.బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో వైద్యారోగ్య శాఖ పనితీరుపై సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ,జిల్లాలో వైద్య సేవలకు అవసరమైన సిబ్బంది నియామక ప్రక్రియను అవసరాలకు అనుగుణంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అందుబాటులో ఉన్న సిబ్బందిని అవసరమైన ఆసుపత్రులకు సర్దుబాటు చేసి ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. ఆసుపత్రుల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ ఆసుపత్రుల పరిసరాలు, వార్డులు, వైద్య గదులు, మరుగుదొడ్లు పరిశుభ్రంగా ఉండేలా నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ ఆదేశించారు. రోగులకు అవసరమైన మందులు, వైద్య పరీక్షలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించేలా పర్యవేక్షించాలని సూచించారు.అత్యవసర వైద్య సేవలు అవసరమైన వారికి తక్షణమేచికిత్స అందేలా చూడాలని తెలిపారు. వ్యర్థాల నిర్వహణ పకడ్బందీగా చేపట్టాలి ఆసుపత్రుల్లో ఉత్పత్తయ్యే బయోడిగ్రేడబుల్ వ్యర్థాల నిర్వహణను సక్రమంగా చేపట్టాలని కలెక్టర్ సూచించారు. రాష్ట్ర స్థాయిలో సమస్య పరిష్కారమయ్యే వరకు అందుబాటులో ఉన్న మార్గాల ద్వారా వ్యర్థాలను సురక్షితంగా, నిబంధనల ప్రకారం నిర్వహించాలని ఆదేశించారు. ఆసుపత్రుల్లో తాగునీరు, విద్యుత్, పారిశుధ్యసౌకర్యాలు సక్రమంగా ఉండేలా చూడాలని తెలిపారు.సీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలుసీజనల్ వ్యాధుల నియంత్రణకు ముందస్తు చర్యలు చేపట్టాలని, క్షేత్రస్థాయిలో ప్రజలకు అవగాహన కల్పించాలని కలెక్టర్ సూచించారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో పారిశుధ్య పరిస్థితులను పర్యవేక్షిస్తూ వ్యాధుల వ్యాప్తికి అవకాశం లేకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల నుంచి వచ్చే వైద్య సేవల సంబంధిత ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ పవిత్ర,డీసీహెచ్ఎస్ డాక్టర్ శ్రీధర్, సుల్తానాబాద్ డీసీహెచ్ఎస్ డాక్టర్ రమాదేవి, వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచం మెచ్చిన కమ్యూనిస్టు మేధావి సీతారాం ఏచూరి

-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్



మిర్యాలగూడ ప్రతినిధి//ఆగస్టు 12:(తెలంగాణ పత్రిక):-

సోషలిజమే మానవాళి విముక్తికి దోహద కారి అని కారల్ మార్క్స్ చెప్పిన సిద్ధాంతాన్ని పునికి పుచ్చుకున్న ప్రపంచం మెచ్చిన కమ్యూనిస్టు మేధావి సీతారాం ఏచూరి అని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్ అన్నారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో సీతారాం ఏచూరి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ దేశంలో మతోన్మాద శక్తులు పెరగకుండా లౌకిక తత్వానికి హాని కలగ కుండా పోరాటాలకు ఆయన రూపకల్పన చేశారని తెలిపారు. పార్లమెంట్లో సభ్యుడుగా ఎన్నికై ప్రజావాణిని వినిపించిన గొప్ప నాయకుడని అన్నారు. నేటి పాలకులు ఆయన రూపొందించిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసే ప్రయత్నాలను ఎండగట్టాలని వారు కోరారు. కమ్యూనిస్టు పార్టీ నుండి దేశ ప్రతినిధిగా అనేక అంతర్జాతీయ సెమినార్లలో పాల్గొని కమ్యూనిజం విశిష్టతను ప్రపంచానికి చాటాడని ఆయన తెలిపారు. వర్తమాన పరిస్థితులను ఆకలింపు చేసుకొని వాటికి తగ్గట్టుగా ఉద్యమాలు చేపట్టడం జరిగిందని ఆయన బాటలో కార్యకర్తలు నడవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రాగిరెడ్డి మంగారెడ్డి, సిపిఎం నాయకులు భావండ్ల పాండు, ముత్యాల లక్ష్మీనారాయణ, కోడి రెక్క మల్లయ్య, రామారావు, ఎస్ఎఫ్ఐ నాయకులు శంకర్ నాయక్, సైదా నాయక్, జగన్ నాయక్, సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

-భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ ఆశయాలతో యువత ముందుకు సాగాలి

-ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్



సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12, తెలంగాణ పత్రిక

ఏఐఎస్ఎఫ్ 91వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను బుధవారం సిరిసిల్ల పట్టణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సీ కళాశాల బాలుర హాస్టల్ వద్ద ఏఐఎస్ఎఫ్ జిల్లా గర్ల్స్ కన్వీనర్ బర్రెంకల శ్రీహారిక జెండాను ఆవిష్కరించారు.అనంతరం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కుర్ర రాకేష్, మంద అనిల్ కుమార్ మాట్లాడుతూ.. 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్‌లోని లక్నో నగరంలో దేశవ్యాప్తంగా విద్యార్థులను ఐక్యం చేసి జాతీయ స్థాయిలో విద్యార్థి సంఘాన్ని ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో ఏఐఎస్ఎఫ్ ఆవిర్భవించిందన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ కాలం నుంచి నేటి వరకు విద్యార్థుల సమస్యలపై ఏఐఎస్ఎఫ్ నిరంతరం పోరాటాలు చేస్తోందని తెలిపారు.90 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకుని 91వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న ఏఐఎస్ఎఫ్ దేశంలోనే సుదీర్ఘ చరిత్ర కలిగిన విద్యార్థి సంఘాల్లో ఒకటని పేర్కొన్నారు. స్వాతంత్ర్య ఉద్యమంలో విద్యార్థులను చైతన్యపరిచిన ఏఐఎస్ఎఫ్, తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలోనూ కీలకంగా పోరాటం చేసిందన్నారు.భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్ వంటి మహనీయుల ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని యువత ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల హక్కుల సాధన కోసం విద్యార్థులంతా ఏఐఎస్ఎఫ్ జెండా నీడన ఐక్యంగా పోరాడేందుకు ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కుర్ర రాకేష్, కార్యదర్శి మంద అనిల్ కుమార్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ బర్రెంకల శ్రీహారిక, ఉపాధ్యక్షుడు పెండెల ఆదిత్య, సహాయ కార్యదర్శి భూక్యా సందీప్, నాయకులు తోట్ల రాజు, ప్రణయ్, వినయ్, సాయి, దీక్షిత్, సాయి గణేష్, అశ్విన్‌తో పాటు పలువురు విద్యార్థులు పాల్గొన్నారు.

## సమాజ సేవలో యువత భాగస్వామ్యం కావాలి



రాయికల్ మండల ఆగుస్టు 12(తెలంగాణ పత్రిక):



సమాజ సేవలో యువత భాగస్వామ్యం కావాలని లయన్స్ క్లబ్ అధ్యక్షులు వాసం ప్రసాద్ అన్నారు. బుధవారం అంతర్జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా రాయికల్ పట్టణంలోని గ్రంథాలయ ఆవరణలో లయన్స్ క్లబ్ సభ్యులు పిచ్చి మొక్కలు తొలగించి పరిసరాలను పరిశుభ్రపరచారు.సమాజ సేవలో యువతను భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా సామాజిక సేవ కార్యక్రమాలు చేపడుతున్నాము అన్నారు.అనంతరం గ్రంథాలయ వారోత్సవాలు సందర్భంగా గ్రంథాలయానికి కాంపిటేటివ్,పఠన పుస్తకాలను అందించారు.ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి కనపర్తి శ్రీనివాస్,కోశాధికారి సుధవేణి మురళి,క్లబ్ సభ్యులు మచ్చ శేఖర్,దాసరి గంగాధర్,బొడ్డం అంజిరెడ్డి, బొమ్మకంటి నవీన్,ఆడెపు రాం ప్రసాద్,గంట్యాల ప్రవీణ్,పులి రమేష్,గ్రంథాలయ నిర్వాహకులు సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## ధ్యానంతో ఏకాగ్రత.. మానసిక ప్రశాంతత

-ప్రగతిలో విద్యార్థులకు ఆనాపానసతి ధ్యానం



రాయికల్ మండల ఆగస్టు 12(తెలంగాణ పత్రిక):

విద్యార్థుల్లో ఏకాగ్రత, మైండ్ ఫుల్‌నెస్, మానసిక ప్రశాం తతను పెంపొందించేందు కు రాయికల్‌లోని ప్రగతి హైస్కూ ల్ ఐఐటీ అకాడమీలో 9వ,10వ తరగతి విద్యార్థు లకు ధ్యాన విద్యార్థి కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఇందు లో భాగంగా విద్యార్థులకు ఆనాపానసతి ధ్యానంపై అవగాహన కల్పించి, ధ్యాన సాధన చేయించారు. ధ్యానం చేయడం వల్ల మనస్సు ప్రశాంతంగా ఉండటంతోపాటు చదువుపై ఏకాగ్రత పెరుగుతుందని, ఆలోచనలను క్రమబద్ధీకరించుకోవడం, ఒత్తిడిని తగ్గించుకోవడం, మైండ్‌ఫు ల్‌నెస్‌ను పెంపొందించుకోవడంలో ఎంతో దోహదపడుతుందని విద్యార్థులకు వివరించారు. ముఖ్యంగా పదో తరగతి విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతమైన మనస్సుతో చదువుపై దృష్టి కేంద్రీకరించేందుకు ధ్యానం ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ప్రగతి హైస్కూల్ ప్రిన్సిపాల్ బాలె శేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థులలో విద్యా ప్రగతితోపాటు మానసిక వికాసం కూడా ఎంతో ముఖ్యమన్నారు. ప్రతిరోజూ కొంత సమయాన్ని ధ్యానానికి కేటాయించడం ద్వారా ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, సానుకూల ఆలోచనా విధానం పెంపొందుతాయని తెలిపారు. విద్యార్థులు నిత్యం ధ్యానం చేయడాన్ని అలవాటుగా మార్చుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ నిఖిల్ కుమార్, ఉపాధ్యాయులు, ధ్యాన కేంద్రం ప్రతినిధులు శైలజ, లత, విద్యార్థులు పాల్గొన్నారు.



# ముఖ్యమంత్రి పర్యటనకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి







-జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది ఆగస్ట్ 12:

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి 16వ తేదీన మేడారం సమ్మక్క సారలమ్మ ఆలయ సందర్శన, గిరిజన సంస్కృతి సాంప్రదాయాల నడుమ ముఖ్యమంత్రి వనదేవతల దర్శనానికి ప్రణాళిక బద్ధంగా అన్ని పనులను సన్నద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం తాడ్వాయి మండలం మేడారం సమ్మక్క సారలమ్మ వనదేవతల ప్రాంగణంలో చేపడుతున్న ఏర్పాట్లను, హెలప్యాడ్, కమాండ్ కంట్రోల్ రూమ్ లను జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్, ఐటీడీఏ పీవో లెనిన్ వస్సల్ టోప్పో లతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ముఖ్యమంత్రి పర్యట నలో భాగంగా తొలుత మేడారం చేరుకుని శ్రీ సమ్మక్క--సారలమ్మ వనదేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లిం చుకోనున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రాక సందర్భంగా హెలిప్యాడ్ వద్ద చేపట్టాల్సిన ఏర్పాట్లు, భద్రత, వాహనాల రాకపోకలు తదితర అంశాలపై అధికారులకు పలు సూచనలు చేశారు. సమ్మక్క--సారలమ్మ వనదేవతల ఆలయ ప్రాంగణంలో కలియ తిరుగుతూ కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. పనుల పురోగతిపై గుత్తేదారుతో వివరాలను అడిగి తెలుసుకున్నారు. నిర్మాణ, అభివృద్ధి పనులను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని, పనులు పూర్తయిన వెంటనే మిగిలిపోయిన గ్రానైట్ రాళ్లు, నిర్మాణ వ్యర్థాలను తొలగించి ఆలయ పరిసరాలను పరిశు భ్రంగా తీర్చిదిద్దాలని సంబంధిత గుత్తేదారునకు ఆదేశించారు. గిరిజన సంస్కృతి, సంప్రదాయాల నడుమ ముఖ్యమంత్రి వనదేవతలను దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించే సందర్భంగా ఆశీర్వచనాలు, శేషవస్త్రాల సమర్పణ, మొక్కులు చెల్లించడం తదితర కార్యక్రమాల్లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా అన్ని ఏర్పాట్లను ముందస్తుగానే పక్కాగా సిద్ధం చేసుకోవాలని ఆలయ ఈవోను కలెక్టర్ ఆదేశించారు. వనదేవతల ప్రాంగణం చుట్టుపక్కల గార్డెనింగ్, ల్యాండ్‌స్కేపింగ్ చేపట్టి మొక్కలు నాటాలని, ఆలయ ప్రాంగణంలో గ్రానైట్ రాళ్లతో ఏర్పాటు చేసిన భారీ పీటీ బీమ్స్‌ను పూలతో ఆకర్షణీయంగా సుందరీకరించాలని సంబంధిత అధికారులను సూచించారు. ఆలయ ప్రాంగణం ఆహ్లాదకరంగా, ఆకర్షణీయంగా కనిపించేలా సుందరీకరణ పనులను పూర్తి పూర్తి చేయాలన్నారు. వనదేవతల దర్శనం, ప్రత్యేక పూజల అనంతరం ముఖ్యమంత్రి కమాండ్ కంట్రోల్ రూమ్ పరిశీలించనున్నందున అవసరమైన ఏర్పాట్లతో సిద్ధం చేయాలన్నారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ఎక్కడా ఎలాంటి లోటుపాట్లకు తావులేకుండా ఏర్పాట్లను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.అన్ని చోట్ల పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలని, వాహనాల నియంత్రణ, ప్రోటోకాల్, రాకపోకలు, ఆలయ పరిసరాల్లో భద్రత తదితర అంశాలపై అప్రమత్తంగా ఉండాలని పోలీసు అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సీహెచ్ మహేందర్ జి, ఆర్డీవో కృష్ణవేణి, డీఎస్పీ రవీందర్, ఆలయ ఈవో వీరస్వామి, ఆర్ అండ్ బీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్యామ్ సింగ్, గుత్తేదారులు ఆదినారాయణ, తాడ్వాయి తహసిల్దార్ సురేష్ బాబు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్‌జీయూకేటీ- త్రిబుల్ ఐటీ బాసర సెంట్రల్ లైబ్రరీలో ఘనంగా జాతీయ గ్రంథాలయ అధికారుల దినోత్సవం

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక)



ఆర్‌జీయూకేటీ త్రిబుల్ ఐటీ బాసర సెంట్రల్ లైబ్రరీలో జాతీయ గ్రంథాలయ అధికారుల దినోత్స వాన్ని ఉత్సాహంగా, ఘనంగా నిర్వహించారు. భారత గ్రంథాలయ శాస్త్ర పితామహుడు డాక్టర్ ఎస్. ఆర్. రంగనాథన్ జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి విశ్వవిద్యా లయ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్, ఓఎస్‌డీ ప్రొఫెసర్ ఇ. మురళీదర్శన్ ముఖ్య అతిథులుగా హాజరై, డాక్టర్ ఎస్. ఆర్. రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమావేశంలో వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఏ. గోవర్ధన్ మాట్లాడుతూ గ్రంథాలయాల విశిష్టతను, విద్యార్థుల సమగ్ర వికాసంలో పఠనానుభవం పాత్రను వివరించారు. ఓఎస్‌డీ ప్రొఫెసర్ ఇ. మురళీధర్శన్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. వారు పుస్తకాల యొక్క ప్రాముఖ్యతను తెలుపుతూ, నిరంతర అభ్యసనానికి, పరిశోధనలకు గ్రంథాలయాలు కేంద్రబిందువులని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయానికి పుస్తకాలను విరాళంగా అందించిన విద్యార్థులతో పాటు, రోజూ లైబ్రరీని సందర్శిస్తూ ఇక్కడి వనరులను విస్తృతంగా వినియోగించుకుంటున్న విద్యార్థులకు అభినందన పూర్వకంగా బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థుల్లో పుస్తక పఠనాభిరుచిని పెంపొందించడం, గ్రంథాలయ వినియోగాన్ని ప్రోత్సహించడం ఈ బహుమతుల ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. లైబ్రరీ ఇన్‌చార్జి డాక్టర్ కె. అరుణజ్యోతి మార్గదర్శకత్వంలో నిర్వహించిన ఈ వేడుకల్లో వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, టెక్నికల్ అసిస్టెంట్లు అర్చన, సునీతతో పాటు ఇతర గ్రంథాలయ సిబ్బంది, పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# తల్లి, మూడేళ్ల కుమారుడు అదృశ్యం

-కుటుంబ కలహాల నేపథ్యంలో కేసు నమోదు..
దర్యాప్తు చేపట్టిన వెల్దుర్తి పోలీసులు

వెల్దుర్తిమండల ప్రతినిధి,ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక):





వెల్దుర్తి పోలీస్‌స్టేషన్ పరిధిలో తల్లి, ఆమె మూడేళ్ల కుమారుడు అదృశ్యమైన ఘటనపై పోలీసులు కేసు నమోదు చేశారు. వెల్దుర్తి ఎస్‌ఐ కరుణాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. శంకరంపేట మండలం దర్పల్లి గ్రామానికి చెందిన చాకలి లక్ష్మి కుమార్తె చాకలి అనుషా (25)కు ఐదేళ్ల క్రితం చాకలి అనిల్‌తో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు కుమారులు ఉండగా.. పెద్ద కుమారుడి వయస్సు నాలుగేళ్లు, చిన్న కుమారుడి వయస్సు మూడేళ్లు. కుటుంబ కలహాల కారణంగా గత ఏడాది నుంచి అనుషా తన మూడేళ్ల చిన్న కుమారుడితో కలిసి దర్పల్లి గ్రామంలోని తన తల్లి చాకలి లక్ష్మి ఇంట్లో ఉంటోంది. భోనాల పండుగ సందర్భంగా ఈ నెల 8,న ఉప్పులింగాపూర్‌లోని తన పిన్ని చాకలి యాదమ్మ ఇంటికి అనుషా తన చిన్న కుమారుడితో కలిసి వచ్చింది.ఈ నెల 10న సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో అనుషా తన మూడేళ్ల కుమారుడిని తీసుకుని కుటుంబ సభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఇంటి నుంచి వెళ్లిపోయినట్లు ఎస్‌ఐ తెలిపారు. ఆమె వెల్దుర్తి బస్టాండ్ వద్ద మెదక్ వైపు వెళ్లే బస్సు ఎక్కినట్లు స్థానికులు కుటుంబ సభ్యులకు సమాచారం ఇచ్చారు. అనంతరం బంధువులు, కుటుంబ సభ్యులు పలు ప్రాంతాల్లో వెతికినా అనుషా, ఆమె కుమారుడి ఆచూకీ లభించకపోవడంతో అనుషా తల్లి చాకలి లక్ష్మి వెల్దుర్తి పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. అనుషా, ఆమె మూడేళ్ల కుమారుడి ఆచూకీ తెలిసిన వారు వెల్దుర్తి పోలీసులకు సమాచారం అందించాలని ఎస్‌ఐ కరుణాకర్ రెడ్డి కోరారు.

# పాపన్నపేటలో ఘనంగా హర్ ఘర్ తిరంగా ర్యాలీ

-జాతీయ జెండాలతో మార్మోగిన పురవీధులు

పాపన్నపేట, ఆగస్టు 12:(తెలంగాణ పత్రిక)





భారత స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రధాని నరేంద్ర మోదీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా పాపన్నపేట మండల కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జాతీయ జెండా ర్యాలీ నిర్వహించారు. మెదక్ జిల్లా బిజెపి అధ్యక్షుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు, జాతీయవాదులు, ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. చేతుల్లో మువ్వన్నెల జెం డాలు పట్టుకొని పాపన్నపేట మండల కేంద్రంలోని ప్రధాన వీధుల గుండా కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి పాపన్నపేట మండల అధ్యక్షుడు వడ్ల సంతోష్ చారి మాట్లాడుతూ.. దేశభక్తిని చాటేలా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగురవేయాలని ఉద్దేశంతో హర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మాజీ బీజేపీ మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్ మాట్లాడుతూ.. నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యం ఎంతోమంది భరతమాత బిడ్డల త్యాగాల ఫలితమని అన్నారు. యువతలో దేశభక్తి, జాతీయ భావాలను పెంపొందించాల్సిన అవసరం ఉంద న్నారు. ప్రతి ఒక్కరూ తమ తమ రంగాల్లో రాణిస్తూ దేశ కీర్తి ప్రతిష్టలను మరింత ఉన్నత స్థాయికి తీసు కెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్, జిల్లా కిసాన్ మోర్చావ్ ఉపాధ్యక్షుడు బి కొండ రాములు నేత, రాష్ట్ర ఓబిసి కార్యవర్గ సభ్యుడు గడ్డం కాశీనాథ్, బిజెపి జిల్లా నాయకులు సుభాష్ చందర్ గౌడ్, ఎం ఎల్ ఎన్ రెడ్డి, నాగభూషణం, మల్లేశం, బొక్కల భాగేష్, వడ్ల భాగేష్, జిన్నగోపాల్, రాజు, చంద్రయ్య, సుంకరి కిష్టయ్య, నర్సింలు, వెం కట్, శ్రావణ్, గౌస్, జగదీష్, సంతోష్ గౌడ్, విట్టల్ తదితరులు పాల్గొన్నారు.

# అక్కెనపల్లి మోడల్ స్కూల్‌లో మాక్ పోలింగ్









**-ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కుపై విద్యార్థులకు అవగాహన**
**-ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా అనుభవించిన విద్యార్థులు**

నంగునూరు, ఆగస్టు 12(తెలంగాణ పత్రిక):

ప్రజాస్వామ్య విలువలు, ఓటు హక్కు ప్రాధాన్యత, ఎన్నికల ప్రక్రియపై విద్యార్థులకు ఆచరణాత్మక అవగాహన కల్పించేందుకు సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం అక్కెనపల్లి పీఎం శ్రీ తెలంగాణ మోడల్ స్కూల్‌లో బుధవారం మాక్ పోలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థుల్లో చిన్ననాటి నుంచే ప్రజాస్వామ్య స్ఫూర్తిని పెంపొందించి, బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పాఠశాల ప్రధానాచార్యుడు జానయ్య తెలిపారు. మాక్ పోలింగ్‌లో విద్యార్థులే ఓటర్లు, అభ్యర్థులు, పోలింగ్ సిబ్బంది, రిటర్నింగ్ అధికారులు తదితర పాత్రలను పోషించారు. ఈ సందర్భంగా ఓటరు జాబితా పరిశీలన, ఓటర్ల గుర్తింపు, పోలింగ్ ప్రక్రియ, బ్యాలెట్ ద్వారా ఓటు వేయడం, ఓట్ల లెక్కింపు తదితర ఎన్నికల ప్రక్రియలను క్రమబద్ధంగా నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని ఎన్నికలు ఏ విధంగా జరుగుతాయో ప్రత్యక్షంగా తెలుసుకున్నారు.

**ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలి**

ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మంద జానయ్య మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటు హక్కు ఎంతో కీలకమని అన్నారు. ప్రతి పౌరుడు తన ఓటు హక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని సూచించారు. ఓటు హక్కు విలువను విద్యార్థి దశ నుంచే తెలుసుకుని, భవిష్యత్తులో బాధ్యతాయుతమైన పౌరులుగా మెలగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికలు, ఓటు హక్కు, పౌరుల బాధ్యతలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం ద్వారా సమాజం పట్ల వారికి బాధ్యతా భావం పెరుగుతుందని తెలిపారు. పుస్తకాల్లో చదివే అంశాలను ఆచరణాత్మకంగా తెలుసుకునేందుకు మాక్ పోలింగ్ వంటి కార్యక్రమాలు ఎంతో దోహద పడతాయని చెప్పారు.

**నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయి**

విద్యార్థులు చిన్న వయసు నుంచే ప్రజాస్వామ్య విలువలను అర్థం చేసుకోవడంతో పాటు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా అనుభవించడం ద్వారా బాధ్యతాయుత పౌరసత్వంపై విద్యార్థులకు స్పష్టమైన అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నిర్ణయ సామర్థ్యం, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎ.శ్రీనివాస్, కె.రవీందర్ రెడ్డిలు రిటర్నింగ్ ఆఫీసర్లుగా బాధ్యతలు నిర్వహించారు. సిహెచ్.రజని, నర్సయ్య, శ్రీనివాస్, నరేష్ తదితర ఉపాధ్యాయులు కార్యక్రమ నిర్వహణలో భాగస్వాములయ్యారు. విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొని మాక్ పోలింగ్‌ను విజయవంతం చేశారు. ఓటరు జాబితా పరిశీలన నుంచి ఓట్ల లెక్కింపు వరకు ఎన్నికల ప్రక్రియలోని ప్రతి దశను విద్యార్థులు స్వయంగా నిర్వహించడం విశేషంగా నిలిచింది. మాక్ పోలింగ్ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి, ఓటు హక్కుపై అవగాహన, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత పౌరసత్వ భావన మరింత బలపడిందని పాఠశాల ప్రిన్సిపాల్ తెలిపారు.

# స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లాలో కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు

**- జిల్లా ఎస్పీ అశోక్ కుమార్**

జగిత్యాల, ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక):





జగిత్యాల జిల్లాలో ఆగస్టు 15 న నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవం వేడుకలను ప్రశాంతమైన వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండ నిర్వహించేందుకు జగిత్యాల జిల్లా పోలీసులు కట్టుదిట్టమైన ప్రత్యేక భద్రత ఏర్పాట్లను చేపట్టారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని ముఖ్యమైన ప్రాంతాలు ప్రజలు అధికంగా సంచరించే ప్రదేశాలు ప్రభుత్వ కార్యాలయాలు బస్‌స్టాండ్లు రైల్వే స్టేషన్లు మార్కెట్లు తదితర ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండ ముందస్తు భద్రత చర్యల్లో భాగంగా జగిత్యాల ధర్మపురి కోరుట్ల మెట్‌పల్లి పట్టణాల్లో బాంబ్ డిస్పోజల్ టీమ్ మరియు శిక్షణ పొందిన పోలీసు జాగిలాలతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ప్రజలు తమ పరిసరాల్లో గుర్తు తెలియని వ్యక్తులు అనుమానాస్పద వాహనాలు బ్యాగులు పార్సిళ్లు లేదా ఇతర వస్తువులు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్పి సూచించారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండ ముందస్తు జాగ్రత్తగా తనిఖీలు నిర్వహిస్తున్నామని ఎస్పి తెలిపారు.

# గంభీరావుపేటలో హర్ ఘర్ తిరంగా ర్యాలీ

**-మోడీ పిలుపు మేరకే హర్ హర్ తిరంగ్ పథక్**
**బిజెపి మండల అధ్యక్షులు కోడె రమేష్**

గంభీరావుపేట తెలంగాణ పత్రిక ఆగస్టు 12



- తిరంగా ర్యాలీ యువత , భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



భారత ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు హర్ ఘర్ తిరంగా - తిరంగా ర్యాలీ నీ భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు కోడె రమేశ్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీని ఉదయించారు అనంతరం అతను మాట్లాడుతూ యువతే దేశానికి బలం... యువతే భారత భవిష్యత్తు! దేశభక్తి కేవలం మాటల్లో కాదు మన చేతల్లో, మన అడుగుల్లో కనిపించాలి అన్నారు. ఒక్క యువకుడి అడుగు... వంద మందికి స్ఫూర్తి నిలువాలని మన జాతీయ జెండా తిరంగాను చేతబట్టి, దేశ ఐక్యతను చాటుతూ, దేశభక్తి స్ఫూర్తిని ప్రతి వ్యక్తి ఇంటికీ తీసుకెళ్లేందుకు హర్ ఘర్ తిరంగా ఈ కార్యక్రమంలో ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ డాక్టర్ సత్యనారాయణ జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్ యాదవ్ సర్పంచ్ పొన్నాల మహేష్ మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి జమున ఉపాధ్యక్షులు నర్సింలు ఎలేందర్ కార్యదర్శి స్వామి కోశాధికారి నాగరాజుగౌడ్ శక్తి కేంద్రం ఇన్చార్జులు సర్వోత్తమ్ ఆంజనేయులు దేవేందర్ యాదవ్ నాయకులు గంట అశోక్ రాజేందర్ రెడ్డి శ్రీనివాస్ చారి నర్సింలు శ్రీనివాస్ దేవా గౌడ్ శ్రీనివాస్ గౌడ్ తిరుపతి దేవరాజు ప్రసాద్ రాకేష్ శ్రీధర్ గౌడ్ ఎల్లం అనిల్ చంద్రం యాదవ్ రవీందర్ నాయక్ రాజు పుల్యా నాయక్ నరేష్ నాగరాజు రెడ్డి నాయకులు పాల్గొన్నారు

# సింగరేణి ప్రధాన ఆసుపత్రిని తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ డాక్టర్ తుకారాం రాథోడ్





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగస్టు 12

సింగరేణి ప్రధాన ఆసుపత్రిని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని వివిధ విభాగాలను కలియతిరిగి పరిశీలించిన ఆయన, రోగులకు అందుతున్న వైద్య సేవలు, సౌకర్యాలు, వైద్య సిబ్బంది పనితీరు తదితర అంశాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా పిల్లల వార్డు, ప్రసూతి వార్డు, సర్జికల్ వార్డు, ఐసీయూ, పురుషుల వార్డు, ఆపరేషన్ థియేటర్, ఎక్స్‌రే విభాగం, ఇమ్యునైజేషన్ విభాగం తదితర విభాగాలను సందర్శించి అక్కడ అందుతున్న సేవలను పరిశీలించారు. వివిధ వార్డుల్లో చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రిలో వైద్య సేవల నాణ్యత, పారిశుధ్యం, రోగులకు అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డీఎంహెచ్ఓ సూచించారు. ముఖ్యంగా అత్యవసర వైద్య సేవలు, ప్రసూతి శిశు వైద్యం, శస్త్రచికిత్సలు తదితర సేవల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని సూచించారు. ఈ తనిఖీలో సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్ రాజ్ కుమార్ , డా ప్రతాప్ ప్రోగ్రాం ఆఫీసర్, నాగభూషణం, రాంప్రసాద్, సింగరేణి హాస్పిటల్ వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.



## నేడు బైంసాలో భారీ తిరంగా ర్యాలీ

నిర్మల్ జిల్లా ప్రతినిధి ఆగస్టు 12 (తెలంగాణ పత్రిక)



స్వాతంత్ర దినోత్సవ సంబరాల్లో భాగంగా తేదీ 13 గురువారం ఉదయం 10 గంటలకు భైంసా లో భారీ తిరంగా ర్యాలీ జరగనుంది. బైంసా పట్టణంలో ఉదయం వేళ వ్యాపారులు యువకులు, పాఠశాల విద్యార్థులు పెద్ద మొత్తంలో వచ్చి లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం నుండి బస్టాండ్ వరకు తిరంగా యాత్ర చేపట్టనున్నారు. ప్రతి ఒక్కరి చేతిలో తిరంగా జెండా పట్టుకొని వచ్చి దేశభక్తిని చాటి చెప్పేందుకు సిద్ధమవుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్ పాల్గొననున్నారు. రాజకీయాలకతీతంగా చేపట్టి తిరంగా ర్యాలీలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపు మేరకు ఊరు ఊరు వాడ వాడల ఘర్ ఘర్ తిరంగా కార్యక్రమాన్ని చేపట్టనున్నామన్నారు. యాత్రలో రాజకీయాలకతీతంగా నియోజకవర్గం లోని సర్పంచ్ లు నాయకులు ఉద్యోగులు యువకులు ప్రతి ఒక్కరు పాల్గొనవలసిందిగా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు.

## పాయం లక్ష్మయ్య మృతికి బీఆర్ఎస్ నేతల నివాళి



మంగపేట,ఆగస్టు12(తెలంగాణ పత్రిక)

మంగపేట మండలం మల్లూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాయం లక్ష్మయ్య మృతి చెందగా, ఆయన పార్థివదేహానికి మాజీ సర్పంచ్, ఎంపీటీసీ, బీఆర్ఎస్ మంగపేట మండల మాజీ అధ్యక్షులు, జిల్లా సీనియర్ నాయకులు కుడుముల లక్ష్మి నారాయణ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్, మల్లూర్ దేవస్థాన మాజీ చైర్మన్ నూతిలకంటి ముకుందం, పూజారి శ్రీనివాస్, సోయం ఈశ్వర్, ఉడుగుల శ్రీనివాస్ యాదవ్, కుంట ఏడుకొండలు, కోరం నర్సింహులు, చిన్నల చక్రధర్, యాలం కాంతరావు, యర్రంగారి లక్ష్మీనారాయణ, ముప్పారపు సందీప్, గౌని రమేష్, అజ్జు, నూతిలకంటి గౌరిశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల వన దుర్గామాతను దర్శించుకున్న మంత్రి వివేక్ వెంకటస్వామి

పాపన్నపేట, ఆగస్టు 12:(తెలంగాణ పత్రిక)



తెలంగాణలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా పేరుగాంచిన మెదక్ జిల్లా పాపన్న పేట మండలం ఏడుపాయల శ్రీ వన దుర్గ మాత ఆలయాన్ని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి బుధవారం దర్శించుకు న్నారు ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి ఆశీస్సులు పొందారు. మంత్రి ఆలయానికి చేరుకున్న సందర్భంగా ఆలయ అర్చకులు, సిబ్బంది ఆయనకు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మంత్రి ఆలయంలో అమ్మవారిని దర్శించు కుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అర్చకులు ఆలయ విశిష్టత, అమ్మవారి ప్రాశస్త్యాన్ని మంత్రికి వివరించారు. ప్రత్యేక పూజల అనంతరం అర్చకులు మంత్రికి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ పరిసరాలను, భక్తులకు అందుతున్న సౌకర్యాలను మంత్రి పరిశీలించినట్లు తెలిపారు. ఏడుపాయల వన దుర్గ మాతను దర్శించుకోవడం ఆనందంగా ఉందని మంత్రి పేర్కొన్నారు. మంత్రి పర్యటన సందర్భంగా ఆలయ సిబ్బంది అవసరమైన ఏర్పాట్లు చేశారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సూర్య, మధుసూదన్ రెడ్డి, ప్రతాపరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు

**-ఎస్ఐ టి.వి.ఆర్. సూరి హెచ్చరిక**

మంగపేట,ఆగస్టు,12(తెలంగాణ పత్రిక):

వాడగూడెం అటవీ ప్రాంతంలో అక్రమంగా పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి రూ. 18,250/- నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ టి.వి.ఆర్ సూరి తెలిపారు. వాడగూడెం అటవీ ఏరియాలో పేకాట ఆడుతున్నారనే పక్కా సమాచారంతో ఎస్ఐ టి.వి.ఆర్ సూరి తన సిబ్బందితో కలిసి ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ దాడిలో అక్రమంగా జూదం ఆడుతున్న ఆరుగురిని పట్టుకుని, వారి నుంచి నగదు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ. మాట్లాడుతూ.. చట్టవిరుద్ధమైన జూదం, పేకాట వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటువంటి కార్యకలాపాలపై నిఘా నిరంతరం కొనసాగుతుందని ఆయన స్పష్టం చేశారు.

## 84వ సారి రక్తదానం చేసిన డాక్టర్ బాలు

**-తల సేమియా చిన్నారి కదం కీర్తన కు రక్తం అందజేత**



కామారెడ్డి, ఆగస్టు 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

నిజామాబాద్ జిల్లా కేంద్రంలో తల సేమియా వ్యాధితో బాధపడుతున్న నిర్మల్ జిల్లాకు చెందిన కదం కీర్తన (12) సంవత్సరాల అమ్మాయికి ఓ పాజిటివ్ రక్తం అవసరం కావడంతో ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు నిజామాబాద్ బ్లడ్ సెంటర్లు 84 వ సారి రక్త దానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ తల సేమియా వ్యాధి చిన్నారులకు ప్రతి 15 రోజులకు ఒక యూనిట్ వ్యక్తం వారి జీవితాంతం అవసరం ఉంటుందని ఆ చిన్నారుల ప్రాణాలను కాపాడడానికి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో 6000 మంది చిన్నారులు ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో 250 మంది ఈ వ్యాధితో బాధపడుతున్నారని వీరికి కావాల్సిన రక్తాన్ని అందజేయడానికి రక్తదాన శిబిరాలను మరిన్ని నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు రంగ కిషన్, బీమా గౌడ్,బ్లడ్ బ్యాంక్ నిర్వాహకులు బట్టు భరద్వాజ్ లు పాల్గొన్నారు.

## యువతకు మార్గదర్శకంగా నిలుస్తున్న శివ

**-పుట్టినరోజు నాడు నిరుపేదలకు భోజనం ప్యాకెట్ల అందజేత**



తెలంగాణ పత్రిక, ఇల్లందు ఆర్సీ(ఆగస్టు12):

ఇల్లందు పట్టణంలోని కోర్టు ఏరియాకి చెందిన శివ అనే యువకుడు బుధవారం నాడు తన జన్మదినాన్ని పురస్కరించుకుని పట్టణంలోని స్టేషన్ బస్తీ, కరెంట్ ఆఫీస్, జగదాంబ సెంటర్, కొత్తబస్టాండ్ల వద్ద నిరుపేదలకు చికెన్, బగారా భోజన ప్యాకెట్లను అందజేశారు. ఈ సందర్భంగా మూగజీవాల ప్రేమికుడు అయిన శివ మాట్లాడుతూ..తన పుట్టినరోజును పేదలు, యాచకుల నడుమ జరుపుకొని అనంతరం వారికి భోజన ఏర్పాటు చేయడం జరిగిందనీ ఇది తనకెంతో ఆనందంగా ఉందని శివ తెలిపారు. పుట్టినరోజు వేడుకలకు వృధాఖర్చులు చేయకుండా పేదవారికి ఉపయోగపడేలా యువత చూడాలని ఆయన అన్నారు. పుట్టినరోజును స్నేహితుల మధ్య అనవసర ఖర్చుచేస్తూ విచ్చలవిడిగా జరుపుకునే ఈరోజుల్లో నిరుపేదల మధ్య వేడుకలను జరుపుకున్న యువకుడు శివను పలువురు అభినందించారు.

## నేటి నుంచే శ్రావణ మాసం ప్రారంభం

**-లెక్చరర్ వైద్యఉమాశేషారావు వైద్య**

కామారెడ్డి ,ఆగస్టు 12,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిది)




గుళు ృదర్శనం,నోములువ్రతాలు ఆధ్యం శ్రావణం. ఆషాడ అమావాస్య వెళ్లిన తర్వాత మరుసటి రోజు శ్రావణ మాసం ప్రారంభం అవుతుంది. శ్రవణ నక్షత్రం పౌర్ణమి రోజు ఉండడం వల్ల శ్రావణ మాసం అనే పేరు వచ్చింది.శ్రావణ మాసంప్రత్యేక పూజలకు, లేదాశుభ కార్యక్ర మాలకు హిందూ ధర్మం ప్రకా రం ముక్యమైనది మరియు పవిత్రమైనది గాభావిస్తారు. నాగుల పంచమి, శ్రీకృష్ణ జన్మ అష్టమి మొదలగునవి వచ్చే ముఖ్యమైన పండుగలుప్రకృతి పరంగాపచ్చదనంతో పాటు చెట్లు ఏపుగా పెరిగి ఆహ్లాదక రమైన వాత వారణం తో నిండి ఉంటుంది. శ్రావణ మాసం లో నానా పెట్టిన శనిగెలు,జొన్న ప్యాలలు వెచ్చదనం కలుగుతాయి. ఆరోగ్యరీత్యా అనుకూ లంగా ఆహారం నైవేద్యలు సమర్పిస్తారు.

# హెచ్ఐవి నివారణ అందరి బాధ్యత

**-మున్సిపల్ చైర్ పర్సన్ ఉమారాణి**

కామారెడ్డి , ఆగస్టు 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

హెచ్ఐవి నివారణ మన అందరి బాధ్యత అని కామారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ ఇప్ప ఉమారాణి అన్నారు. బుధవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఐఐఈసీ తీవ్రతరమైన విజ్ఞాన సమాచారం-అవగాహన కార్యక్రమాన్ని డిఎంహెచ్ఓతో పాటు ఆమె జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ వెంకట్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆదేశానుసారం హెచ్ఐవి ఎయిడ్స్ నివారణలో భాగంగావిస్తృత ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించి నట్లు తెలిపారు. రెండు నెలల పాటు వివిధ కేంద్రాలు గ్రామాల్లో ప్రచార కార్యక్రమాలను విస్తృతం చేయను




న్నట్లు తెలిపారు. అనంతరం హెచ్ఐవి ప్రమాదకర పరిస్థితిని తెలుసుకునేందుకు గాను క్యూ ఆర్ కోడ్ గోడ పత్రికలను ఆవిష్కరించారు. ప్రమాదకర వ్యక్తులు క్యూఆర్ కోడ్ పోస్టర్లను సద్వినియోగం చేసుకుని, సేవలను పొందాలని కోరారు. అవసరమైతే 1097 కి డయల్ చేసి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి ఆర్ ఎం ఓ రవీందర్ గౌడ్, హెచ్ఐవి నివారణ జిల్లా అధికారి ప్రదీప్ కుమార్, ఏ ఆర్ టి వైద్యులు స్నేహా, ఆంచల్, వై ఆర్ జి కేర్ ఉమ్మడి జిల్లా డీఆర్పీ గర్దాస్ సుధాకర్, కౌన్సిలర్లు మేక నాగరాజు, మిరుదొడ్డి శేఖర్, పాముల లలిత కుమారి, మెహరాజ్, చిరంజీవి, ప్రవీణ్ గౌడ్, ఎస్ ఎస్ కే మేనేజర్ శ్రీనివాస్ గౌడ్, వివిధ స్వచ్ఛంద సంస్థలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలను పరామర్శించిన హరీశ్







నంగునూరు, ఆగస్టు 12(తెలంగాణ పత్రిక):

బీఆర్ఎస్ శాసనసభాపక్ష ఉప నేత, మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు బుధవారం నంగునూరు, చిన్న కోడూరు మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించారు. కుటుంబ సభ్యులను కోల్పోయి విషాదంలో ఉన్న కుటుంబాలను, అనారోగ్యంతో బాధపడుతున్న వారి కుటుంబాలను పరామర్శించారు. నంగునూరు మండలం వెంకటాపూర్ గ్రామానికి చెందిన తడ్కపల్లి మనోజ్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందారు. అదే గ్రామానికి చెందిన తడ్కపల్లి అంజయ్య మృతి చెందారు. వారి కుటుంబాలను పరామర్శించారు. నంగునూరు మండలం జేపీ తండా గ్రామానికి చెందిన గణేశ్ నాయక్ ఇటీవల రోడ్డు ప్రమాదం లో మృతి చెందారు. వారి కుటుంబాన్ని పరామర్శించి కుటుం బాలను పరామర్శించారు. నంగునూరు మండలం పాలమాకుల గ్రామానికి చెందిన వార్డు సభ్యుడు ఎర్ర నాగరాజు తండ్రి ఎర్ర రాంచంద్రం ఇటీవల మృతి చెందారు. వారి కుటుంబాన్ని, అదేవిదంగా డీలర్ మహేశ్ కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నంగునూరు మండలం రాజగోపాలపేట గ్రామానికి చెందిన సంతోష్ ట్రాక్టర్ ప్రమాదం లో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించారు.చిన్నకోడూరు మండల కేంద్రానికి చెందిన మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ సుధాకర్ తల్లి ఇటీవల మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# అవయవ శరీర దానాల అవగాహన కార్యక్రమం

ఓదెల ఆగస్ట్ 12 తెలంగాణ పత్రిక

ఓదెల మండలంలోని ప్రభుత్వ కళాశాలలో బుధవారం విద్యార్థులకు మానవ అవయవ దానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు జాతీయ కార్యదర్శి భీష్మాచారి ఆధ్వర్యంలో నిర్వహించారు . ప్రపంచ అవయవ దాన దినోత్సవం ఆగస్టు 13 పురస్కరించుకొని ,సదాశయ ఫౌండేషన్ జాతీయ కార్యదర్శి డాక్టర్ భీష్మాచారి ఆధ్వర్యంలో, అవయవ శరీర నేత్ర దానాలపై అవగాహన కల్పించారు. డాక్టర్ భీష్మాచారి మాట్లాడుతూ సదాశయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 2008 సంవత్సరం నుండి ఇప్పటివరకు 1640 నేత్రదానాలు 160 దేహదానాలు 95 అవయవ దానాలు చేయడం జరిగిందని ఇందులో అత్యధికంగా ఓదెల మండలం నుండి 270పైన చేయడం, విశేషమని




అన్నారు అందులో ఓదెల, అబ్బిడిపల్లి గ్రామ స్తులు తమ మరణా నంతరం నేత్రదానం చేస్తామని అప్పటి సర్పంచులు. ఓజ్జా కోమల శ్రీనివాస్. యాద వ్ ఆకుల మహేందర్ ఆధ్వర్యంలో తీర్మానాలు చేయడం రాష్ట్రంలో సంచలనంగా నిలిచిందని పేర్కొన్నారు. అవయవ శరీర దానాలు చేయడం మనకు మరో జన్మ సర్పంచ్ సతీష్ కనిగిరి రెడ్డి ఈ సందర్భంగా ఓదెల సర్పంచ్ సతీష్ కనిగిరి మాట్లాడుతూ అవయవ శరీర దానాలు చేయడం వలన మనకు మరో జన్మ ఉన్నట్టే అని అన్నారు మనిషి అవయవ శరీరాలు ఎంతో విలువైనయని వాటిని దానం చేయడం వల్ల ఎంతోమంది కళ్ళు లేని వారికి చూపును ప్రసాదించడం అదేవిధంగా ఎవరైనా ఆపదలో ఉంటే వారికి అవయవ దానం చేసి వారికి పునర్జన్మను ప్రసాదించడమే అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కనికిరెడ్డి సతీష్, ప్రిన్సిపాల్ అమరేందర్ డాక్టర్ ఇప్పనపల్లి వెంకటేశ్వర్లు, క్యాతం మల్లేశం పాల్గొన్నారు.

# నీట్, జేఈఈలకు లాంగ్‌టర్మ్ ఉచిత శిక్షణ

**-ఈ నెల 16వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ**

కామారెడ్డి, ఆగస్టు 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

ఇంటర్ పూర్తి చేసిన వెనుకబడిన తరగతుల (బీసీ) విద్యార్థులు జాతీయ స్థాయి వైద్య, ఇంజినీరింగ్ ప్రవేశ పరీక్షల్లో ప్రతిభ కనబరిచి ప్రముఖ వైద్య, ఇంజినీరింగ్ విద్యాసంస్థల్లో సీట్లు సాధించేలా మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఉచిత లాంగ్‌టర్మ్ శిక్షణ అందించనున్నట్లు బీసీ గురుకులాల ఉమ్మడి కామారెడ్డి జిల్లా ప్రాంతీయ సమన్వయకర్త సి. రాధికా తెలిపారు. నీట్-యూజీ, జేఈఈ-2027 ప్రవేశ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు ఉచిత లాంగ్‌టర్మ్ రెసిడెన్షి యల్ శిక్షణ అందించనున్నారు. ఇంటర్‌లో ఉత్తీర్ణులై న, నీట్, జేఈఈ-2026లో మెరుగైన ప్రతిభ కనబరి చిన విద్యార్థులు శిక్షణకు అర్హులు.

**ఎంపిక విధానం**

విద్యార్థులకు మెరిట్, సీట్ల లభ్యత ఆధారంగా ప్రవేశాలు కల్పిస్తారు. దరఖాస్తుల సంఖ్యను బట్టి స్క్రీనింగ్ పరీక్ష నిర్వహి ంచే అవకాశం ఉంది. గ్రామీణ ప్రాంత విద్యార్థుల తల్లిదం డ్రుల వార్షిక ఆదాయ ం రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంత విద్యా ర్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2 లక్షలకు మించకూడదు.

**రెండు కేంద్రాల్లో శిక్షణ**



ఈ నెల 9వ తేదీ నుంచి ప్రారంభమైన దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ 16వ తేదీ వరకు కొనసాగుతుంది. రాష్ట్రవ్యాప్తంగా బాలికలకు నీట్‌లో 100, జేఈఈలో 40 సీట్లు, బాలురకు నీట్‌లో 50, జేఈఈలో 50 సీట్లు అందుబాటులో ఉన్నాయి. బాలికలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాల, నాగోల్‌లో, బాలురకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ కళాశాల, అబ్దుల్లాపూర్ మెట్‌లో లాంగ్‌టర్మ్ శిక్షణ అందించనున్నారు.

**ఉచిత వసతి, స్టడీ మెటీరియల్**

విద్యార్థులు ఆన్‌లైన్‌లో https://mjptbcadmissions.org వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి. నిపుణులైన అధ్యాపకులతో బోధన, ఉచిత వసతి, స్టడీ మెటీరియల్ అందించడంతో పాటు ప్రత్యేక ప్రణాళికతో తరగ తులు నిర్వహిస్తారు. విద్యార్థుల ప్రతిభను మెరుగుపరిచేందుకు మాక్ టెస్టులు, గ్రాండ్ టెస్టులు నిర్వహి ంచనున్నారు.

**సద్వినియోగం చేసుకోవాలి**

రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో బీసీ గురుకులాల సంస్థ ఆధ్వర్యంలో అందిస్తున్న ఈ ఉచిత లాంగ్‌టర్మ్ శిక్షణను బీసీ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సి రాధికా. సూచించారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని నీట్, జేఈఈలో ఉత్తమ ఫలితాలు సాధించి వైద్య, ఇంజినీరింగ్ విద్యాసంస్థల్లో ప్రవేశాలు పొందాలని ఆకాంక్షించారు.



# సీఎంఆర్ రైస్ సరఫర గడువు లోగా పూర్తి చేయాలి

-సిఎంఆర్ రైస్ డెలివరీ పై సమీక్ష నిర్వహించిన అదనపు కలెక్టర్ బి శ్రీ రాములు

పెద్దపల్లి,ప్రతినిధి ఆగష్టు 12 ( తెలంగాణ పత్రిక ):

రబీ 2024-25 సీజన్ కి సంబంధించి సీఎంఆర్ రైస్ సరఫరాలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అదనపు కలెక్టర్ బి శ్రీరాములు అన్నారు.బుధవారం అదనపు కలెక్టర్ బి శ్రీరాములు సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన చాంబర్లో సిఎంఆర్ రైస్ డెలివరీ పై సంబంధిత అధికారులు, రైస్ మిల్లర్ల సంఘాలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ బి శ్రీరాములు మాట్లాడుతూ,రబీ 2024-25 సీజన్ కు సంబంధించి సీఎంఆర్ రైస్ డెలివరీ పూర్తి చేసి సకాలంలో అందించాలని, సీఎంఆర్ సరఫరాలో నాణ్యమైన బియ్యాన్ని సరఫరా చేయాలని, గడువులోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని రైస్ మిల్లులలో ఎఫ్ సి ఐ నిబంధనల



ప్రకారం రా రైస్, పాలిష్ రైస్ నాణ్యత లోపం వంటి సమస్యలు పరిష్కరించి ఎటువంటి సమస్యలు లేకుండా త్వరితగతిన సి.ఏం.ఆర్. ను గడువు లోగా పూర్తి చేయుటకు ఎఫ్.సి. ఐ అధికారులకు సూచించారు. రైస్ మిల్లర్లకు సంబంధించి రోజు వారీగా రిజిస్టర్ నమోదు చేయాలని, గన్ని సంచుల



కోతలు, నెంబర్స్ నమోదు ఏదైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి శ్రీనాథ్, మేనేజర్ శ్రీకాంత్, రైస్ మిల్లర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులులక్ష్యాన్ని నిర్దేశించుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

ఆగష్టు 12 ( తెలంగాణ పత్రిక ):

కామారెడ్డి జిల్లా బాన్సువాడప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులు నిర్దిష్ట లక్ష్యాన్ని నిర్దేశించుకుని, క్రమశిక్షణతో, ప్రణాళికాబద్ధంగా చదువుతూ ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పిలుపునిచ్చారు. బుధ వారం బాన్సువాడ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నిర్వహించిన ఇంటర్మీడియట్ అధ్యాప కుల నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమంతో పాటు విద్యార్థులకు ఉచిత నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రత్యేక శిక్షణ బృందం ఆధ్వర్యంలో ఇంటర్మీడియట్ అధ్యాప కులకు బోధనా నైపుణ్యాలు, ఆధునిక బోధనా పద్ధతు లపై శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. శిక్షణ ద్వారా పొందిన జ్ఞానం, నైపుణ్యాలను అధ్యాపకులు తరగతి గదుల్లో సమర్థవంతంగా అమలు చేసి విద్యార్థులకు



నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను గుర్తించి, వారి స్థాయికి అనుగుణంగా బోధనా విధానాలను అవలం బించాలని అధ్యాపకులకు సూచించారు. ఆధునిక బోధనా పద్ధతులు, సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్విని యోగం చేసుకుంటూ విద్యార్థుల్లో ఆసక్తి, సృజనా త్మకత పెంపొందేలా బోధన కొనసాగించాలని తెలిపా రు. ప్రభుత్వం విద్యార్థులకు ఉచితంగా నోట్ పుస్తకాలను అందిస్తున్నందున వాటిని సద్వినియోగం చేసుకుని విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా చదువుపై దృష్టి సారించాలని అన్నారు. ప్రతి విద్యార్థి తనకు ఒక నిర్దిష్ట లక్ష్యాన్ని ఏర్పరచుకుని, దానిని సాధించేందుకు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని సూచించారు. ఉన్నత విద్య, పోటీ పరీక్షల్లో రాణించేలా అధ్యాపకులు విద్యార్థులకు నిరంతరం మార్గనిర్దేశం చేయాలని పేర్కొన్నారు. ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను జిల్లా కలెక్టర్ అభినందించారు. విద్యార్థులు అధ్యాపకులు అంది స్తున్న బోధన, మార్గదర్శకత్వాన్ని సద్వినియోగం చేసుకుని క్రమశిక్షణతో చదివి తమ లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యతో పాటు పర్యావ రణ పరిరక్షణపై కూడా విద్యార్థుల్లో అవగాహన పెంపొందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. అనంతరం కళాశాల ప్రాంగణంలో మొక్కను నాటారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్, ఎంపీడీఓ, జిల్లా ఇంటర్మీ డియట్ విద్యాధికారి సలామ్, హైదరాబాద్ నుంచి వచ్చిన శిక్షణ బృందం సభ్యులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# బోర్లం టీజీఎస్‌డబ్ల్యూఆర్ఎస్ జూనియర్ కళాశాల ఆకస్మిక తనిఖీ

-విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి ,ఆగష్టు 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాబాన్సువాడ మండలం బోర్లం గ్రామంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాలు, జూనియర్ కళాశాల (బాలికల)ను జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. గురుకులంలో విద్యార్థినులకు అందుతున్న విద్య, వసతులు, భోజనం, పరిశుభ్రత తదితర అంశాలను వారు పరిశీలించారు.

**విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్, ఎస్పీ**

గురుకుల తనిఖీలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, ఎస్పీ రాజేష్ చంద్ర విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థినులతో ఒకే చోట కూర్చొని భోజనం చేస్తూ, వారికి అందిస్తున్న ఆహారం నాణ్యత, రుచి, మెనూ అమలు, పరిశు భ్రతపై స్వయంగా తెలుసుకున్నారు. భోజనం ఎలా ఉందని విద్యార్థినులను అడిగి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థినులకు నాణ్యమైన, పోషక విలువలతో కూడిన భోజనం అందేలా చూడాలని, భోజన తయారీ ప్రదేశం, వంట సామగ్రి, పరిసరాల



పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులను ఆదేశించారు.

**తరగతి గదులు, రికార్డుల పరిశీలన**

కళాశాలలోని తరగతి గదులను కలెక్టర్, ఎస్పీ పరిశీలించారు. విద్యార్థినులతో మాట్లాడి వారి చదువులు, విద్యా ప్రగతి, కళాశాలలో అందుతున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. తరగతి గదుల్లో బోధనా విధానం, బ్లాక్‌బోర్డుపై రాసిన పాఠాలు, విద్యార్థుల విద్యా ప్రగతి, కళాశాల రికార్డులు, నివేదికలు, విద్యార్థులు సాధించిన ట్రోఫీలను పరిశీలించారు.
అధ్యాపకులతో విద్యార్థుల విద్యా ప్రగతి, బోధనా పద్ధతులు, పరీక్షల ఫలితాలపై చర్చించారు. విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించి, ఉన్నత విద్యకు అవసరమైన మార్గదర్శకత్వం అందించాలని సూచించారు.

**మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి**

కళాశాల ఆవరణ, విద్యార్థినుల వసతి సౌకర్యాలు, తాగునీరు, పారిశుద్ధ్యం తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యార్థినులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చదువుకునేలా అవసరమైన మౌలిక సదుపాయాలను మెరుగుపరచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యార్థినులకు నాణ్యమైన విద్యతో పాటు సురక్షితమైన, పరిశు భ్రమైన వాతావరణం, పోషకాహారం, మెరుగైన వసతులు అందించడం అధికారుల బాధ్యత అని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అన్నారు. విద్యార్థినులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో బాన్సువాడ ఆర్డీఓ రవీందర్ రెడ్డి, డీసీఓ, ఎంపీడీఓ, మున్సిపల్ కమిషనర్, తహసీల్దార్, గిర్దావర్, జీపీఓ, పంచాయతీ కార్యదర్శి తదితర అధికారులు పాల్గొన్నారు.

# యువత తమ హక్కులను తెలుసుకోవాలి

-లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్న్

సిరిసిల్ల జిల్లా ప్రతినిధి, ఆగస్టు 12, తెలంగాణ పత్రిక:

యువత తమ హక్కులను తెలుసుకోవడంతో పాటు, ఇతరుల హక్కులను గౌరవిస్తూ సమాజ అభివృద్ధిలో క్రియాశీలక పాత్ర పోషించాలని లోక్ అదాలత్ సభ్యులు చింతోజు భాస్కర్ అన్నారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలోని అంబేద్కర్‌నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అంతర్జాతీయ యువజన దినోత్స వం--2026 సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షురాలు, జిల్లా ఇన్‌చార్జి ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి బి. పుష్పలత ఆదేశాలతో, సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్ఎస్ఏ కార్యదర్శి పి. లక్ష్మణాచారి సమన్వయంతో జాగృతి స్కీమ్--2025లో భాగంగా 'ఎంపవర్డ్ యూత్' (సాధికారిత యువత) ఇతివృత్తంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చింతోజు భాస్కర్ మాట్లా డుతూ.. యువతలో చట్టపరమైన అవగాహన పెంపొందించడంతో పాటు హక్కులు, బాధ్యతలపై చైతన్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. న్యాయ సహాయం పొందే విధానం, అందుబాటులో ఉన్న న్యాయ సేవలు, సమాజంలో బాధ్యతాయుతమైన పౌరులుగా వ్యవహరించాల్సిన ఆవశ్యకతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.జాగృతి స్కీమ్--2025 ద్వారా యువతను న్యాయపరంగా, సామాజికంగా, బాధ్యతాయుతంగా సాధికారులను చేయడం, వారికి న్యాయ సేవలు మరియు అందుబాటులో ఉన్న సహాయ వ్యవస్థలపై అవగా హన కల్పించడం




కార్యక్రమం ప్రధాన లక్ష్యమని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయురాలు ఎన్. రమాదేవి, లోక్ అదాలత్ సభ్య లు, న్యాయవాది గుర్రం ఆంజనేయులు, న్యాయవా దులు కుంట శ్రీనివాస్, అరుణ రాఘవ పురం, బూర మధుసూదన్, పారా లీగల్ వాలంటీర్ మోర శైలజ, ఉపాధ్యాయులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఏరియాలో ఎన్ సి డబ్ల్యూ ఏ ఉద్యోగుల క్వార్టర్స్ కేటాయింపునకు కౌన్సిలింగ్ నిర్వహణ



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక ఆగష్టు 12

బుదవారంన, సింగరేణి కొత్తగూడెం ఏరియాకు చెందిన ఉద్యోగుల క్వార్టర్స్ కేటాయింపు సంబంధిత కౌన్సిలింగ్ కార్యక్రమం బుధవారం రుద్రంపూర్ లోని ఆర్ సి ఓ ఏ క్లబ్‌లో సీనియారిటీ ప్రామాణికంగా నిర్వహించబడింది. ఈ కౌన్సిలింగ్ లో ఎన్సీ ఎంసీ,ఎంహెచ్, సీ2 ,టి2, ఎండి, ఎన్బి,ఏ- టైప్, క్వాటర్స్ కేటాయింపు సంబందిత కౌన్సిలింగ్ ప్రక్రియ మొత్తం యజమాన్యం , కమిటీ సభ్యులు యూనియన్ ప్రతినిధులు సంబంధిత అధికారుల సమక్షంలో నిర్వహించబడింది. క్వార్టర్స్ కేటాయింపుకు సంబంధించిన విధానాలు, అర్హతలు, ప్రాధాన్యత క్రమం తదితర అంశాలపై అధికారులచే ఉద్యోగులకు వివరించబడింది. మొత్తం 59 మంది కొత్తగూడెం ఏరియాకు చెందిన ఉద్యోగులు కౌన్సిలింగ్ నమోదు చేసుకున్నారు. ఇందులో 14 మంది క్వార్టర్స్‌ను ఎంపిక చేసుకున్నారు , 36 మంది గైర్హాజరు కాగా, 9 మంది ఆసక్తి చూపలేదు.. ఈ కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం ఎం. గోవిందరావు, పర్సనల్ మేనేజర్ ఎల్.తిరుపతి, ఏజీఎం (సివిల్) రామకృష్ణ , డివైపిఎం జి. హరీష్, ఏ ఐ టి సిబ్రాంచ్ సెక్రెటరీ గట్టయ్య, ఐ ఎన్ టి సివైస్ ప్రెసిడెంట్ ఎం.డి. రజాక్, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## భూంపల్లి నేతాజీ యువజన సంఘం కార్యవర్గం ఎన్నిక



కామారెడ్డి, ఆగష్టు 12, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి):

కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండల్ భూంపల్లి గ్రామంలో నేతాజీ యువజన సంఘం 40 వార్షికోత్సవ వేడుకల్లో భాగంగా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షతగా రుస్తుం రమేష్ క్యాషియర్ గా కోడలి పవన్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ నేతాజీ యువజన సంఘం 40వ వార్షికోత్సవం సందర్భంగా మమ్మల్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు నేతాజీ సంఘ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘ సభ్యులు తరతరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ హత్య రాజకీయాలు చేస్తోంది.

వెంకటేశం భార్య, తల్లి, కుమార్తెను ఓదార్చిన ఆయన.. కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని, న్యాయం జరిగే వరకు వారి వెంటే ఉంటామని భరోసానిచ్చారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. వెంకటేశం మృతికి దారితీసిన పరిస్థితులపై సమగ్ర దర్యాప్తు జరిపి, ఘటన వెనుక ఉన్న అసలు కారణాలు, బాధ్యులు మరియు సూత్రధారులను వెలుగులోకి తీసుకురావాలని పోలీసులను డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ హత్య రాజకీయాలకు పాల్పడుతోందని ఆయన తీవ్ర స్థాయిలో ఆరోపించారు. “రాజకీయంగా ఎదుర్కోవాలంటే ఎన్నికల్లో తలపడాలి, విమర్శలు చేయవచ్చు, కేసులు కూడా పెట్టవచ్చు.. కానీ సామాన్య ప్రజలను రాజకీయాలకు బలిపశువులుగా మార్చడం ఎంతమాత్రం సరికాదు” అని మండిపడ్డారు. వెంకటేశం కేసులో కొంతమంది కాంగ్రెస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసినప్పటికీ, వారు కేవలం పాత్రధారులు మాత్రమేనా? అసలు సూత్రధారులు ఎవరన్నది దర్యాప్తులో తేల్చాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఘటనకు సంబంధించి ఐదుగురిని అరెస్టు చేసినట్లు చెబుతున్నప్పటికీ, ఇద్దరిని రిమాండ్‌కు పంపించి, ముగ్గురికి స్టేషన్ బెయిల్ ఇవ్వడంపై ఆయన పలు అనుమానాలు వ్యక్తం చేశారు. పోలీసులు ఎలాంటి రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా పారదర్శకంగా దర్యాప్తు జరపాలని కోరారు.

**బాధిత కుటుంబానికి ఇల్లు నిర్మించి ఇస్తాం**

వెంకటేశం కుటుంబం ప్రస్తుతం రేకుల ఇంట్లో తీవ్ర ఇబ్బందుల నడుమ నివసిస్తోందని కేటీఆర్ తెలిపారు. ఈ విషయంపై ఇప్పటికే జిల్లా కలెక్టర్‌తో మాట్లాడినట్లు చెప్పారు. ప్రభుత్వం నుంచి ఇల్లు మంజూరు చేయలేని పరిస్థితి ఉంటే బీఆర్ఎస్ పార్టీ తరఫునే సొంతంగా ఇల్లు నిర్మించి ఇస్తామని స్పష్టమైన హామీ ఇచ్చారు.

**కుమార్తె భవిష్యత్ బాధ్యత నాదే**

వెంకటేశం 11 ఏళ్ల కుమార్తె ప్రస్తుతం ఐదో తరగతి చదువుతోందని, ఆ బాలిక పేరుపై రూ. 3 లక్షలు ఫిక్స్డ్ డిపాజిట్ చేసినట్లు కేటీఆర్ వెల్లడించారు. ఆమె చదువుకు ఎలాంటి ఆటంకం కలగకుండా పదో తరగతి వరకు అయ్యే ఫీజులు, ఇతర ఖర్చుల బాధ్యతను తాను వ్యక్తిగతంగా తీసుకుంటానని చెప్పారు. పదో తరగతి తర్వాత కూడా ఆమె ఏ చదువు ఎంచుకున్నా పూర్తి బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. వెంకటేశం కుటుంబ పరిస్థితిని చూసి తాను తీవ్రంగా భావోద్వేగానికి గురయ్యానని, తండ్రి కోసం ఎదురుచూస్తూ ఆ చిన్నారి మూడు రోజులుగా తిండి కూడా తినలేదని తెలిసి తన మనసు కలచివేసిందన్నారు.

**రాజకీయాలకు అతీతంగా దర్యాప్తు చేయాలి**

వెంకటేశం మృతిని ఆత్మహత్యగా చిత్రీకరించే ప్రయత్నం జరిగిందన్న ఆరోపణలపై కూడా సమగ్ర విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. ఈ ఘటనను రాజకీయ కోణంలో కాకుండా ఒక కుటుంబానికి జరిగిన తీవ్ర అన్యాయంగా పరిగణించి దర్యాప్తు చేయాలని కోరారు. “వెంకటేశం కుటుంబానికి పూర్తి న్యాయం జరిగే వరకు మేము వెంటే ఉంటాం.. వారిని ఒంటరిగా వదిలిపెట్టం. కుట్ర చేసింది ఎవరు? నేరానికి పాల్పడింది ఎవరు? అనే విషయాలను పూర్తిగా బయటకు తీసుకురావాలి” అని కేటీఆర్ హెచ్చరించారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా నిజన్



# ఎస్పీఆర్ గ్లోబల్ స్కూల్లో ఘనంగా బోనాల సంబరాలు



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 12:

శ్రీ ఎస్పీఆర్ గ్లోబల్ స్కూల్లో ఆషాఢ మాస బోనాల వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబిం బించేలా పలు సాంస్కృతిక కార్యక్ర మాలను ప్రదర్శించారు. బోనాల పండుగ విశిష్టత, తెలంగాణ సంస్కృ తిలో దాని ప్రాధాన్యాన్ని తెలియజేస్తూ విద్యార్థులు నిర్వహిం చిన కార్యక్ర మాలు ఆకట్టుకు న్నాయి. సంప్రదా య నృత్యాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో పాఠశాల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. భావితరాలకు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని పరిచయం చేయాలనే ఉద్దేశంతో బోనాల వేడుకలను నిర్వహించినట్లు పాఠశాల నిర్వాహకులు తెలిపారు.

# తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, ఆగస్టు 12:

భారతీయ జనతా యువమోర్చా (బీజేవైఎం) మేడ్చల్--మల్కాజ్‌గిరి జిల్లా ఆధ్వర్యంలో గురువారం నిర్వహించనున్న తిరంగా ర్యాలీని విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు, కార్యకర్తలు, యువతకు పిలుపునిచ్చారు. దేశభక్తి, జాతీయ ఐక్యతను చాటేలా ర్యాలీని నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆగస్టు 13న మధ్యాహ్నం 2.30 గంటలకు ఐడీపీఎల్ ఎక్స్ రోడ్డు నుంచి కుత్బుల్లాపూర్ మున్సిపల్ సర్కిల్ కార్యాలయం వరకు తిరంగా ర్యాలీ కొనసాగనుంది. ఈ కార్యక్రమంలో ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా అధ్యక్షుడు డి. గిరివర్ధన్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొననున్నారు. ర్యాలీలో సుమారు 500 మంది పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. వేముల రమేష్, పులి బలరాం, మణి, రావుల పృథ్వీ, నాగదీప్‌గౌడ్, విజయ్, నల్ల జైశంకర్‌గౌడ్ తదితరులు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ర్యాలీలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ర్యాలీ సందర్భంగా శాంతియుతంగా, క్రమశిక్షణతో వ్యవహరిస్తూ ట్రాఫిక్ నిబంధనలు, పోలీసుల సూచనలు, ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలని వారు విజ్ఞప్తి చేశారు. 'దేశభక్తిని చాటుదాం.. తిరంగాను గౌరవిద్దాం.. ర్యాలీని విజయవంతం చేద్దాం' అని పిలుపునిచ్చారు.

## తెలంగాణకు 11.56 లక్షల ఇళ్లు కేటాయించండి..

బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను పొంగులేటి కలిసి ఈ మేరకు వినతిపత్రాన్ని అందజేశారు. గతంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్‌రెడ్డి రాసిన లేఖను ఈ సందర్భంగా పొంగులేటి గుర్తుచేశారు. రాష్ట్రంలో ఇళ్ల కేటాయింపు ప్రక్రియను వేగవంతం చేయాలని విజ్ఞప్తి చేశారు.

**ఏడాది క్రితమే సర్వే పూర్తి.. మంజూరులోనే జాప్యం**

రాష్ట్రవ్యాప్తంగా 'ఆవాస్ ప్లస్--2024' యాప్ ద్వారా అత్యంత పారదర్శకంగా ఇంటింటి సర్వే నిర్వహించామని మంత్రి పొంగులేటి వివరించారు. ఈ సర్వేలో 11.56 లక్షలకు పైగా గ్రామీణ పేద కుటుంబాలు ఇళ్లకు అర్హులుగా తేలాయని తెలిపారు. వీటికి సంబంధించి సూపర్ చెక్, అనర్హుల తొలగింపు ప్రక్రియలన్నీ ఏడాది క్రితమే పూర్తయినప్పటికీ, కేంద్రం నుంచి లక్ష్యాల ప్రకటనలో జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. తెలంగాణలో గత 12 ఏళ్లుగా పేదలకు ఇళ్ల నిర్మాణం నిలిచిపోయి తీవ్రమైన డిమాండ్ ఉందని తెలిపారు. ఒకేసారి ఈ ఇళ్లన్నింటినీ మంజూరు చేయాలని కోరారు.

**ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షల ఆర్థిక సాయం**

ాహీూ--+ కింద ఇచ్చే కేంద్ర వాటా, సాధారణ రాష్ట్ర వాటాతో సంబంధం లేకుండా ప్రతి పేద కుటుంబం ఇల్లు నిర్మించుకునేందుకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం ఈ చరిత్రాత్మక నిర్ణయం తీసుకుందని మంత్రి పొంగులేటి వెల్లడించారు. ఇందుకు అవసరమైన నిధులను ఇప్పటికే రాష్ట్ర బడ్జెట్‌లో కేటాయించినట్లు స్పష్టం చేశారు.

**తెలంగాణ పర్యటనకు రావాల్సిందిగా ఆహ్వానం**

కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను తెలంగాణలో పర్యటించాలని పొంగులేటి సాదరంగా ఆహ్వానించారు. స్వయంగా రాష్ట్రానికి వచ్చిాహీూ-+ 2.0 కింద ఇళ్ల కేటాయింపును ప్రకటిస్తే, తెలంగాణలోని గ్రామీణ పేదలకు కొండంత అండగా నిలుస్తుందని చెప్పుకొచ్చారు. అది చరిత్రాత్మక ఘట్టంగా మారుతుందని పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి విజ్ఞప్తిపై కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందిస్తూ తెలంగాణలో పర్యటించేందుకు అంగీకరించారు. కేంద్ర మంత్రిని కలిసిన వారిలో ఎంపీలు మల్లు రవి, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్‌కుమార్ రెడ్డి, సురేశ్ షెట్కార్, రామసహాయం రఘురాం రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌తో పాటు తెలంగాణ హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ వీ.పీ. గౌతమ్ తదితరులు ఉన్నారు.ంల

# "పిల్లల పళ్లెంలో పోషకాహారం.. రైతు చేతిలో మార్కెట్

**తెలంగాణలో కొత్త ఆలోచనకు ఇదే సమయం"**

**పాఠశాల భోజనం కేవలం సంక్షేమ పథకం కాదు.. ఒక తరం భవిష్యత్తును నిర్మించే పెట్టుబడి**

**ఒక విద్యార్థి పాఠశాలకు ఎందుకు వస్తాడు? చదువు కోసం.**

**కానీ అతను ఆకలితో ఉంటే చదువుపై ఎంత దృష్టి పెడతాడు?**

ఇదే ప్రశ్నకు సమాధానంగా దేశంలో మధ్యాహ్న భోజన పథకాలు రూపుదిద్దుకున్నాయి. అయితే కాలం మారింది. ఇప్పుడు పిల్లలకు కేవలం కడుపు నింపే భోజనం కాదు.. పోషక విలువలున్న ఆహారం, నాణ్యమైన విద్య, ఆరోగ్యకరమైన వాతావరణం, భవిష్యత్తుకు అవసరమైన నైపుణ్యాలు అందించాల్సిన అవసరం ఉంది.

ఈ నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల భోజన పథకంలో స్థానిక రైతుల నుంచి నేరుగా కూరగాయలు కొనుగోలు చేసే దిశగా అడుగు వేయడం చర్చించాల్సిన అంశం. మధ్యవర్తులను తగ్గించి రైతుల నుంచి నేరుగా కూరగాయలు సేకరించడం ద్వారా ఒకవైపు విద్యార్థులకు తాజా ఆహారం అందించడంతో పాటు మరోవైపు రైతులకు స్థిరమైన మార్కెట్ కల్పించే అవకాశం ఉంది.

ఇది కేవలం ఒక కొనుగోలు విధానం కాదు. సరిగ్గా అమలు చేస్తే "రైతు పొలం నుంచి విద్యార్థి పళ్లెం వరకు" ఒక కొత్త స్థానిక ఆహార వ్యవస్థకు తెలంగాణ ఆదర్శంగా నిలిచే అవకాశం ఉంది.

**ఆకలి మీద గెలవకుండా విద్యలో విజయం సాధించగలమా?**

విద్యా వ్యవస్థలో పాఠ్యపుస్తకాలు, తరగతి గదులు, డిజిటల్ బోధన ఎంత ముఖ్యమో విద్యార్థి ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం.

తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే పాఠశాల విద్యలో అల్పాహారం, మధ్యాహ్న భోజనం వంటి అంశాలపై దృష్టి పెట్టింది. విద్యాశాఖపై జరిగిన ఉన్నతస్థాయి సమీక్షలో ప్రభుత్వం ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజన కార్యక్రమాలను బలోపేతం చేయడం, అవసరమైతే రాష్ట్రవ్యాప్తంగా విస్తరించడం, కేంద్ర వంటశాలల ఏర్పాటుపై కూడా దృష్టి పెట్టింది. 2026 జూన్‌లో 1,302 ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీలలో అల్పాహారం, పాలు/రాగి కార్యక్రమాలను ప్రారంభించే ప్రణాళిక అమల్లోకి వచ్చింది. 1.44 లక్షలకుపైగా విద్యార్థులకు ప్రయోజనం కలిగేలా ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. అలాగే ఎంపిక చేసిన 33 ప్రభుత్వ జూనియర్ కాలేజీలలో మధ్యాహ్న భోజన పథకాన్ని కూడా ప్రారంభించారు.

ఇది సరైన దిశలో తీసుకున్న అడుగు. ఎందుకంటే ఆకలితో ఉన్న విద్యార్థికి ముందుగా ఆహారం కావాలి.. ఆ తర్వాతే అక్షరం.

**కానీ అసలు ప్రశ్న -- పళ్లెంలో ఏముంది?**

మధ్యాహ్న భోజనం అంటే అన్నం, పప్పు, కూరతో సరిపెట్టే రోజులు పోయాయి.

నేటి పిల్లల శారీరక, మానసిక ఎదుగుదలకు ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు, ఆకుకూరలు, కూరగాయలు, పాలు, గుడ్లు వంటి పోషక పదార్థాలు అవసరం.

తెలంగాణలో ఇప్పటికే విద్యార్థులకు గుడ్లు, ఇతర పోషకాహార అంశాలను అందించే విధానాలు ఉన్నాయి. ఉదాహరణకు మంచిర్యాల జిల్లా అధికారిక విద్యా సమాచారంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు



వారానికి మూడుసార్లు గుడ్లు అందిస్తున్నట్లు, మధ్యాహ్న భోజన పథకంలో సన్నబియ్యం ఉపయోగిస్తున్నట్లు పేర్కొంది.

అయితే ఇక్కడి నుంచి మరో అడుగు ముందుకు వేయాలి. "పథకం అమలు అవుతోందా?" అనే ప్రశ్న నుంచి "పథకం ద్వారా పిల్లలకు నిజంగా పోషకాహారం అందుతోందా?" అనే ప్రశ్నకు మారాలి. ఇదే ఇప్పుడు తెలంగాణ విద్యా విధానానికి అవసరమైన తదుపరి దశ.

**రైతుకు మార్కెట్.. విద్యార్థికి పోషకాహారం**

ప్రభుత్వ పాఠశాలల్లో వేలాది, లక్షలాది విద్యార్థులకు ప్రతిరోజూ భోజనం అవసరం. మరోవైపు తెలంగాణలో వేలాది మంది రైతులు కూరగాయలు పండిస్తున్నారు.

ఒకరి దగ్గర ఉత్పత్తి ఉంది. మరొకరి దగ్గర నిరంతర డిమాండ్ ఉంది. మధ్యలో మాత్రం అనేక దశల మార్కెట్ వ్యవస్థ ఉంది.

అందుకే ప్రభుత్వం రైతుల నుంచి నేరుగా కూరగాయలు కొనుగోలు చేసే విధానాన్ని సక్రమంగా అమలు చేస్తే అది రైతుకు మార్కెట్ భద్రత, విద్యార్థికి తాజా కూరగాయలు అనే ద్వంద్వ ప్రయోజనాన్ని అందించగలదు. తాజా విధానంలో మధ్యవర్తులను తగ్గించడం, రైతులకు మెరుగైన ధర, విద్యార్థులకు తాజా--పోషక ఆహారం అందించడం ప్రధాన లక్ష్యాలుగా ఉన్నాయి.

ఇది నిజంగా అమలు కావాలంటే మాత్రం కాగితాలపై నిర్ణయాలు సరిపోవు.

**రైతు నుంచి నేరుగా కొనుగోలు ఎలా చేయాలి?**

ఇక్కడ ప్రభుత్వం ఒక పటిష్టమైన వ్యవస్థను రూపొందించాలి.

-"రైతు ఉత్పత్తిదారుల సంఘాలకు ప్రాధాన్యం

ప్రతి జిల్లాలో ఉన్న ఫీూలు, రైతు సంఘాలు, సహకార సంఘాల ద్వారా కూరగాయల సేకరణ చేపట్టవచ్చు.

-"వారానికి అవసరమైన కూరగాయల జాబితా

పాఠశాలల సంఖ్య, విద్యార్థుల సంఖ్య ఆధారంగా ముందుగానే అవసరాలను అంచనా వేయాలి.

-"స్థానిక రైతులకు ముందస్తు సమాచారం

"ఏ కూరగాయ ఎంత అవసరం?" అనే సమాచారం రైతులకు ముందుగానే అందితే వారు మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా సాగు చేసుకోవచ్చు.

-"డిజిటల్ చెల్లింపులు

రైతు ఖాతాలోకి నేరుగా డబ్బు జమ కావాలి.

మధ్యవర్తులు తగ్గితే రైతుకు వచ్చే ధరలో పారదర్శకత పెరుగుతుంది.

-"నాణ్యతకు ప్రత్యేక వ్యవస్థ

పిల్లల కోసం కాబట్టి నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండకూడదు.

**ఇక్కడ మరో పెద్ద సవాలు ఉంది -- నాణ్యత**

ప్రభుత్వ పథకాల్లో అత్యంత ముఖ్యమైన అంశం "ఎంత ఖర్చు చేశాం?" కాదు.. "ఎంత నాణ్యత ఇచ్చాం?" ఒక పాఠశాలకు భోజనం చేరిందా? చేరింది. కానీ ఆ భోజనం నాణ్యమైనదా? అది అసలు ప్రశ్న.

గతంలో తెలంగాణలో పాఠశాల మధ్యాహ్న భోజనాల నాణ్యత, పరిశుభ్రతపై సమస్యలు కూడా వెలుగులోకి వచ్చాయి.

అందువల్ల కొత్త విధానంలో ఆహార నాణ్యత, వంటగదుల పరిశుభ్రత, నిల్వ, రవాణా, నీటి నాణ్యత వంటి అంశాలకు కఠినమైన పర్యవేక్షణ అవసరం.

పిల్లల భోజనం విషయంలో "పర్లేదు" అనే పదానికి చోటు ఉండకూడదు.

**కేంద్రీకృత వంటశాలలు -- పరిష్కారమా?**

ప్రభుత్వం ఇప్పటికే పెద్ద స్థాయిలో కేంద్ర వంటశాలల ఏర్పాటును పరిశీలిస్తోంది. రెండు నియోజకవర్గాలకు ఒక కేంద్ర వంటశాల ఏర్పాటు చేసే అవకాశాన్ని పరిశీలించాలని అధికారులకు సూచనలు ఇచ్చినట్లు ప్రభుత్వం తెలిపింది.

ఇది పెద్ద స్థాయిలో అమలు చేస్తే ఖర్చు తగ్గే అవకాశం ఉంది.

కానీ ఒక ప్రమాదం కూడా ఉంది. కేంద్రం పెద్దదైతే దూరం కూడా పెద్దదవుతుంది.

వంటశాల నుంచి పాఠశాలకు భోజనం చేరే సమయం పెరిగితే నాణ్యత దెబ్బతినే ప్రమాదం ఉంటుంది.

అందుకే కేంద్ర వంటశాలలతో పాటు:

-సరైన రవాణా

-వేడి ఆహారం సరఫరా

-సమయపాలన

-నాణ్యత పరీక్ష

పాఠశాల స్థాయి పర్యవేక్షణ తప్పనిసరి.

**జూనియర్ కాలేజీలకు మధ్యాహ్న భోజనం -- ఎందుకు ముఖ్యమంటే?**

ఇప్పటి వరకు మధ్యాహ్న భోజన పథకం ప్రధానంగా పాఠశాల విద్యార్థులతో అనుసంధానమై ఉంది. కానీ 16--18 ఏళ్ల వయసులో ఉన్న ఇంటర్మీడియట్ విద్యార్థులపై కూడా పోషకాహారం ప్రభావం ఉంటుంది.

ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో కూడా అల్పాహారం, మధ్యాహ్న భోజన పథకాలను తీసుకురావడం ఈ కోణంలో ముఖ్యమైన మార్పు.

రాష్ట్రంలోని 430 ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో సుమారు రెండు లక్షల మంది విద్యార్థులకు ఈ పథకాన్ని విస్తరించే ప్రణాళికను ప్రభుత్వం ప్రకటించింది.

ఇది కేవలం సంక్షేమం కాదు . పేద కుటుంబానికి చెందిన విద్యార్థి ఇంటి ఆర్థిక పరిస్థితుల కారణంగా చదువు మానకుండా ఉండేందుకు ఇది ఒక పరోక్ష విద్యా పెట్టుబడి.

**విద్యలో అసలు పోటీ -- ప్రైవేట్‌తో కాదు, అవకాశాల్లో ఉండాలి**

తెలంగాణలో ప్రభుత్వ పాఠశాలలకు మౌలిక వసతులు కల్పించడం, డిజిటల్ బోధన, ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లు, నైపుణ్య విద్య వంటి అంశాలపై ప్రభుత్వం దృష్టి పెడుతోంది. విద్యాశాఖ సమీక్షలో 1 నుంచి 10వ తరగతి వరకు సిలబస్‌ను ప్రస్తుత అవసరాలకు అనుగుణంగా మార్చడం, పాలిటెక్నిక్ విద్యను ఉద్యోగ అవకాశాలకు అనుసంధానం చేయడం వంటి అంశాలపై కూడా ఆదేశాలు ఇచ్చారు.

అయితే విద్యార్థికి మంచి పుస్తకం ఇచ్చి, మంచి భోజనం ఇవ్వకుండా ఉంటే వ్యవస్థ అసంపూర్ణం.

అలాగే మంచి భోజనం ఇచ్చి, మంచి బోధన ఇవ్వకపోయినా ప్రయోజనం లేదు.

అందుకే ఆహారం ం ఆరోగ్యం ం విద్య ం నైపుణ్యం ఈ నాలుగింటినీ ఒకే విధానంలో చూడాలి.

బడ్జెట్‌లో విద్యకు డబ్బు పెడితేనే సరిపోతుందా?

తెలంగాణ 2026--27 బడ్జెట్‌లో పాఠశాల విద్య, ఉన్నత విద్యతో పాటు అనేక విద్యా పథకాలకు కేటాయింపులు ఉన్నాయి. ప్రభుత్వం అధికారికంగా బడ్జెట్ పత్రాలను అందుబాటులో ఉంచింది. పాఠశాల విద్యార్థులకు అల్పాహారం, పాలు వంటి కార్యక్రమాలకు ప్రత్యేక కేటాయింపులు కూడా బడ్జెట్‌లో ఉన్నాయి.

కానీ ప్రజలు ఇకపై ఒక కొత్త ప్రశ్న అడగాలి:

"బడ్జెట్‌లో ఎంత కేటాయించారు?" కంటే

"కేటాయించిన డబ్బుతో పిల్లల జీవితాల్లో ఎంత మార్పు వచ్చింది?"

అదే అసలు కొలమానం.

తెలంగాణ ప్రభుత్వం ఈ విధానాన్ని మరింత బలోపేతం చేయాలంటే:

లిరైతుల నుంచి నేరుగా కొనుగోలు చేసే విధానాన్ని ప్రతి జిల్లాలో విస్తరించాలి.

ఫీూలు, రైతు సంఘాలను భాగస్వామ్యం చేయాలి.

లిపాఠశాలల వారీగా పోషకాహార ఆడిట్ నిర్వహించాలి.

లిప్రతి నెలా భోజన నాణ్యతపై తల్లిదండ్రుల కమిటీలు నివేదిక ఇవ్వాలి.

-కూరగాయల కొనుగోలులో ధరలు, పరిమాణం, చెల్లింపులను డిజిటల్‌గా నమోదు చేయాలి.

-పిల్లలకు అందుతున్న పోషక విలువలపై ప్రజలకు పారదర్శక సమాచారం ఇవ్వాలి.

-కేంద్ర వంటశాలలతో పాటు స్థానిక వంటశాలల సామర్థ్యాన్ని కూడా ఉపయోగించాలి.

-స్థానికంగా లభించే కూరగాయలు, ఆకుకూరలు, పప్పులు, చిరుధాన్యాలను మెనూలో పెంచాలి.

-ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో నీరు, వంటగది, భోజనశాల పరిశుభ్రతకు ప్రత్యేక ప్రమాణాలు ఏర్పాటు చేయాలి.

-విద్యార్థుల ఆరోగ్యం, హాజరు, చదువు ఫలితాలపై ఆహార పథకాల ప్రభావాన్ని ప్రతి సంవత్సరం అధ్యయనం చేయాలి.

తెలంగాణ భవిష్యత్తు కేవలం భారీ ప్రాజెక్టులతో నిర్మాణం కాదు.

ఒక రైతు పండించిన కూరగాయ ఒక ప్రభుత్వ పాఠశాల వంటగదికి చేరినప్పుడు..

అక్కడ వండిన పోషకాహారం ఒక విద్యార్థి పళ్లెంలోకి వచ్చినప్పుడు..

ఆ విద్యార్థి ఆరోగ్యంగా తరగతి గదిలో కూర్చున్నప్పుడు..

అతను మంచి విద్యను పొందినప్పుడు..

ఆ విద్యతో ఒక ఉద్యోగం సంపాదించినప్పుడు..

లేదా ఒక కొత్త ఉపాధిని సృష్టించినప్పుడు..

అక్కడే నిజమైన తెలంగాణ నిర్మాణం జరుగుతుంది.

అందుకే పాఠశాల మధ్యాహ్న భోజనాన్ని కేవలం ఒక సంక్షేమ పథకంగా చూడకూడదు.

ఇది రైతుకు మార్కెట్.

ఇది విద్యార్థికి పోషకాహారం.

ఇది కుటుంబానికి భరోసా.

ఇది విద్యకు పునాది.

అన్నింటికంటే ముఖ్యంగా.. ఇది తెలంగాణ భవిష్యత్తులో పెట్టుబడి.

ప్రభుత్వం రైతు పొలం నుంచి విద్యార్థి పళ్లెం వరకు ఒక పారదర్శకమైన, నాణ్యమైన వ్యవస్థను నిర్మించగలిగితే.. తెలంగాణలో సంక్షేమం ఒక అడుగు ముందుకు వెళ్లి, అభివృద్ధికి ప్రత్యక్ష సాధనంగా మారుతుంది.

పీట్ల శివకుమార్, సీనియర్ జర్నలిస్టు...??

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143